



నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 08, డిసెంబర్ 2024 16 పేజీలు


# యాదాద్రి థర్మల్ ప్రాజెక్ట్.. జాతికి అంకితం



- యుద్ధ ప్రాతిపదికన ఉమ్మడి నల్గొండ జిల్లా సాగునీటి సరఫరా పనులు
- కేసీఆర్ అసెంబ్లీకి రావాలి
- సంక్రాంతి తర్వాత రైతు భరోసా యాదాద్రి పవర్ ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు
- జనవరిలో ఎస్ ఎల్ బి సి పనులు ప్రారంభిస్తాం


సీఎం రేవంత్ రెడ్డి

## ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కాలుష్యం నుంచి విముక్తి కలిగిస్తాం : సీఎం

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 7 :** మూసీ నది పునర్జీవ ప్రాజెక్టును నిర్మించి నల్గొండ జిల్లా వాసులకు పారిశ్రామిక వ్యర్థాలు, కాలుష్యం నుంచి విముక్తి కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్.ఎల్.బీ.సి. వద్ద రాజీవ్ ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. ముందుగా నార్కెట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంలకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సహచరులతో కలిసి బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం డెలివరీ చానల్స్ ను ప్రారంభించి పైలాన్ ను ఆవిష్కరించారు. దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో 800 మెగావాట్ల సామర్థం గల రెండవ యూనిట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం నల్గొండ జిల్లా కేంద్రంలో 42 ఎకరాలలో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రికి వేదమంత్రాలతో పురోహితులు ఆహ్వానం పలికారు. వైద్య కళాశాలను ప్రారంభించి అదే ప్రాంగణంలో 40 కోట్లతో నిర్మించే నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు, ప్రభుత్వ ఆసుపత్రి అదనపు బ్లాక్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత రాజీవ్ గాంధీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ స్థలికి చేరుకు న్న ముఖ్యమంత్రి బ్యాంకు లింకేజ్ ద్వారా 815 కోట్ల 73 లక్షల రూపాయల చెక్కును స్వశక్తి మహిళా సంఘాలకు అందజేశారు. నల్గొండ పట్టణంలో సెట్విన్ ద్వారా రెండు కోట్ల రూపాయలతో మహిళల కోసం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ప్రారంభోత్సవం, 15 కోట్ల రూపాయలతో నిర్మించే హరిత హోటల్, నల్గొండ పట్టణంలో 109 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులు, 10 కోట్లతో నిర్మించే నూతన గ్రంథాలయ భవనం, కనగల్, తిప్పర్తి మండలాలలో నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా పూర్తి చేశారు.



2 లో..



**భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్పూరం గ్రామంలో శనివారం తెల్లవారుజామున తీవ్ర విషాధం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి చెరువులోకి తీసుకెళ్ళడంతో ఐదుగురు యువకులు మృతిచెందారు. అదేవిధంగా మరో యువకుడు కారు అద్దాలు పగలకొట్టి బయటపడి ఈదుకుంటూ ఒడ్డుకు చేరాడు. మృతులను హైద్రాబాద్‌లోని ఎల్బీనగర్ ఆర్టీసీ కాలనీకు చెందిన వంశీ, బాలు, వినయ్, హర్ష, దినేష్‌లుగా గుర్తించారు. బయట పడిన యువకుడు మణికంఠగా తెలియజేశాడు.

# ఘోర ప్రమాదం

- చెరువులోకి దూసుకెళ్లిన కారు
- ఐదుగురు యువకులు మృతి
- బయటపడిన మరో యువకుడు

2 లో..




# జిల్లాలో క్షయని పూర్తిగా నిర్మూలించాలి

జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్

2లో...

# యాదాద్రి ధర్మల్ ప్రాజెక్టు జాతికి అంకితం

**(మొదటి పేజీ తరువాయి..)**

అనంతరం రాజీవ్ ప్రాంగణంలో బహిరంగ సభకు హాజరై ప్రజలనుద్దేశించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సంవత్సరం క్రితం డిసెంబర్ 7, 2023 న హైదరాబాద్ లోను ఎల్బి స్టేడియంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిందని, చరిత్రలో 2 జూన్,2014 కు ఎంత ప్రాధాన్యత ఉందో డిసెంబర్ 7,2023కు, డిసెంబర్ 7, 2024 కు అంతే ప్రాధాన్యత ఉందని అన్నారు.తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించడంలో నల్గొండ జిల్లా ముందు వరుసలో ఉందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పదవి త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ భువనగిరి ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించారని, మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవి త్యాగం చేసింది కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అని సీఎం గుర్తు చేశారు. మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన అమర వీరుడు శ్రీకాంత్ చారి ది నల్గొండ జిల్లా అని, నిజాం లను తరిమి కొట్టిన సాయుదరం గ రైతు పోరాటానికి నల్గొండ జిల్లా నాయకత్వం వహించిందని, సాయుధ పోరాటం నుంచి ఎర్ర జెండాల పోరాటం వరకు నల్గొండ ముందు ఉందని సీఎం తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో ఫ్లోరైడ్ మహమ్మరితో బాధ పడిన నల్గొండ జిల్లా, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాల కాలంలో కూడా విముక్తి కల్గ లేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నల్గొండ జిల్లా బాగు పడుతుందని ఆశించామని, ఫ్లోరైడ్ శాశ్వత పరిష్కారం కోసం ఎస్.ఎల్.బీ.సి , ఉదయ సముద్రం ప్రాజెక్టులు పూర్తి చేయాలని, 44 కిమి సొరంగ పనులను ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. 3.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 500 పైగా గ్రామాలకు త్రాగు నీరు అందించే ఎస్.ఎల్.బీ.సి, లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే ఉదయ సముద్రం ప్రాజెక్టు వైఎస్సార్ హయాంలో మంజూరు చేశారని, కేసిఆర్ సొరంగ పనులను, ఉదయ సముద్రం ప్రాజెక్టులను ఎందుకు నిర్లక్ష్యం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని సీఎం ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు.సాగు నీటి పారుదల శాఖ మంత్రి గా నల్గొండ జిల్లా నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి అప్పగించామని, చిన్న ప్రాజెక్టు నుంచి పెద్ద ప్రాజెక్టు వరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టులకు నిధులు గ్రీన్ చానెల్ లో విడుదల చేస్తామని, ఎస్.ఎల్.బీ.సీ, ఉదయ సముద్రం, పిల్లాయ కాలువ, ధర్మా రెడ్డి కాల్వ మొదలగు పనులు వేగవంతంగా పూర్తి చేసి కృష్ణ, గోదావరి జలాలను తరలించి దేశానికే ఆదర్శంగా నిలబెడతామని అన్నారు.గతంలో వరి వేస్తే ఉరి అనే మాట కేసిఆర్ చెప్పారని, నేడు 8500 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో పాటు సన్నాలకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి వరి కొనుగోలు చేస్తున్నామని, నల్గొండ జిల్లాలో 5 లక్షల 12 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరిగిందని, కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు.దేశంలో అత్యధికంగా 66.7 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, నల్గొండ రైతాంగం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఓడిపోయినా ప్రజా క్షేత్రం వదిలి పెట్టకుండా మేం పోరాటం చేశామని, ఫ్యాక్టరీ, పరిశ్రమలు, ఆర్.ఆర్.ఆర్, ఫ్యూచర్ సిటి, మెడికల్ కాలేజీ, ఫాక్స్ కాన్ కంపెనీ వంటి ప్రతి అంశానికి ప్రతి పక్ష నాయకులు అడ్డు పడుతున్నారని సీఎం మండిపడ్డారు.పరీక్షలు పెట్టవద్దు, ఉద్యోగాలు ఇవ్వ వద్దు, అనే రీతిలో ఉంటే ఎలా? అని,1200 మంది అమరుల త్యాగం కుటుంబ ప్రయోజనం కోసమా అని సీఎం రేవంత్ రెడ్డి కేసిఆర్ ను ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటీ సంవత్సరంలో 55 వేల 143 ఉద్యోగాలు ఇచ్చింది తమ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు.గత 26 సంవత్సరాలలో గుజరాత్ , యూపి, మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని ఎక్కడైనా 55 వేల ఉద్యోగాలు మొదటి సంవత్సరంలో ఇచ్చారా? అని ప్రశ్నించారు. మొదటి సంవత్సరంలో 25 లక్షల 50 వేల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రంది మాత్రమేనని, నల్గొండ జిల్లాలో 2 వేల 4 కోట్లు రుణమాఫీ జరిగిందని అన్నారు.గతంలో రైతులకు ఉచిత విద్యుత్ ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, నేడు 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నామని అన్నారు.500 రూపాయలకే సబ్సిడీ పై గ్యాస్ సిలిండర్ సరఫరా, కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం, 26వేల పాఠశాలల్లో చదువుతున్న 30 లక్షలకు పైగా విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ, పేద విద్యార్థుల కోసం 40 శాతం డైట్ చార్జిలు పెంపు, 21 వేల పైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, 30 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలను పారదర్శకంగా నిర్వహించామని అన్నారు.....సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు జమ అవుతాయని, సన్న వడ్లే రైతులు పండించాలని, బోనస్ 500 చెల్లించి కొనుగోలు చేస్తామని, రేషన్ లో సన్న బియ్యం సరఫరా చేస్తామని, రైతులు ఎటువంటి సందేహం పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఆనాడు వైఎస్సార్ చేతుల మీదుగా రింగ్ రోడ్డు కట్టామని , నేడు వెంకన్న చేతుల మీదుగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని అన్నారు. 50 వేల ఎకరాల్లో కొత్త సిటీ నిర్మించి నిరుద్యోగ సమస్య పరిష్కరించేలా అంతర్జాతీయ కంపెనీలను తీసుకొని వస్తామని సీఎం తెలిపారు.నల్గొండ ప్రజల కష్టాల చూసి మూసి నది ప్రక్షాళన చేపట్టామని, మూసి ప్రాజెక్టు కట్టకపోతే నల్గొండలో ఎవరు బ్రతుకలేరని, మూసి ప్రాజెక్టు కట్టి నల్గొండ జిల్లాకు పరిశ్రమల వ్యర్థాల, కాలుష్యం నుంచి విముక్తి కల్పిస్తామని అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో నల్గొండ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని, ప్రజా ప్రభుత్వంలో యుద్ధ ప్రాతిపదికన నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ అవసరమైన పర్యావరణ అనుమతులను ప్రజా ప్రభుత్వం సాధించిందని, ప్రతి నెలా రివ్యూ చేస్తూ యాదాద్రి పవర్ ప్లాంట్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశామని అన్నారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు దగ్గర మోటార్ లను ప్రారంభించి రిజర్వాయర్ లోకి నీటి విడుదల చేశామని ఒక వైపు కరెంట్, మరో వైపు నీళ్ళు ఇంకోవైపు ప్రజా వైద్యశాలను నల్గొండ జిల్లాలో ఒకే రోజు ప్రారంభించామని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కొసం గతంలో 70 కోట్ల ఖర్చు చేస్తే నేడు 5 వేల కోట్ల బడ్జెట్ లో కేటాయించి ఖర్చు చేస్తున్నామని అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దేవరకొండ ఎస్.ఎల్.బీ.సి సొరంగంలో 9.5 కిమీ పనులు మిగిలాయని, ప్రపంచంలో ఆధునిక సాంకేతిక తీసుకొని వచ్చి 3 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని, ఉదయ సముద్రం క్రింద 6 నెలలో 50 వేల ఎకరాల, సంవత్సర కాలంలో లక్ష ఎకరాల్లో నీరు అందిస్తామని అన్నారు.మూసి నది క్రింద 3 కాలువలు మంజూరు చేసి రైతులకు పుష్కలంగా సాగు నీరు విడుదల చేస్తామని, సాంకేతిక కారణాల వల్ల 1.2 టిఎంసి లతో గండమల రిజర్వాయర్ నిర్మాణం చేస్తామని, నాగార్జున సాగర్ ప్రాజెక్టుపై ఉన్న లిఫ్ట్ మరమ్మత్తులు 100 శాతం పూర్తి చేస్తామని అన్నారు. నక్కల గండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, నెల్లికల్లు లిఫ్ట్ 2 దశలో, డిండి ప్రాజెక్టు ప్రత్యేక శ్రద్ధ తో పూర్తి చేస్తామని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఆనాడు దివంగత నేత వైయస్సార్ హయాంలో కొట్లాడి ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు 65 శాతం, బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు ను 75 శాతం పూర్తి చేసుకున్నా మని, గత 10 సంవత్సరాలుగా నల్గొండపై కక్ష కట్టి ప్రాజెక్టు పనులు నిలిపివేశారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కంపెనీలతో మాట్లాడి రెండవ బోర్ యంత్రం రిపేర్ చేస్తున్నామని, జనవరి నెలలో ఎస్ ఎల్ బి సి పనులు ప్రారంభించి 2 సంవత్సరాలలో పూర్తి చేస్తామని, బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు కాల్వ పనులు మూడు నెలల్లో పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు.కనిగల్, తిప్పర్తి మండలాల్లో జూనియర్ కళాశాల పనులకు శంకుస్థాపన చేశామని, 300 కోట్లతో నిర్మించిన వైద్య కళాశాల ప్రారంభించామని, 40 కోట్లతో నర్సింగ్ కళాశాల పనులకు శ్రీకారం చుట్టామని, దర్గా రొడ్డు కు 140 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. . నల్గొండ కు ఒక డెంటల్ కళాశాల ను నల్గోండ కు మంజూరు చేయాలని, శివన్న గూడెం, బస్వాపూర్, గండమల రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని,40 లక్షల జీవితాలకు ఆశ కల్పించే విధంగా మూసీ నది పునర్జీవన పథకం చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కప్ పై రూపొందించిన పాటలసిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి ,కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల అయిలయ్య ,బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, కంభంపాటి అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్, జైవీర్ రేడ్డి , ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాలో క్షయని పూర్తిగా నిర్మూలించాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట*

జిల్లాలో క్షయని పూర్తిగా నిర్మూలించాలని అందుకుగాను వైద్య సిబ్బంది స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. శనివారం ఐ డి ఓ సి సమావేశ మందిరం నందు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాలో వంద రోజుల టీబి క్యాంపెయిన్ సమ్మిట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ నివారణకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో, పి హెచ్ సి లలో మందులు అందుబాటులో ఉన్నాయని క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా ఆరు నెలల కోర్సు ప్రకారం మందుల వాడి బలమైన న్యూట్రిషన్ ఫుడ్ తీసుకున్నచో క్షయాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చుని అన్నారు. కోదాడ ఎమ్మెల్యే మాట్లా డుతూ క్షయ నివారణకు ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తానని అవసరమైతే జిల్లా మంత్రితో మాట్లాడి ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పిస్తానని, రోగులకు కావలసిన బలమైన న్యూట్రిషన్ ఫుడ్ ను కూడ అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. తదు పరి నిక్షయ మిత్రులు జిల్లాలోని క్షయ రోగులను ఒక్కొక్కరు ఒక్కొక్క క్షయ వ్యాధిగ్రస్తుని ఆరు నెలలు పాటు దత్తత తీసుకొని వారికి కావలసిన న్యూట్రిషన్ ఫుడ్ ను వారి సొంత ఖర్చులతో అందించడం జరిగినది. ఇట్టి న్యూట్రిషన్ కిట్టులో మూడు కిలోల బియ్యం, లీటర్ ఆయిల్, కేజీన్నర అనుపాలిషుడు కందిపప్పు, కేజీ పల్లీలు, 30 గుడ్లు, మందులు ఉంటాయి. న్యూట్రిషన్ కిట్టులను ఎమ్మెల్యే చేతుల మీదుగా వ్యాధిగ్రస్తులకు అందించినారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గంలో క్షయ వ్యాధిని జయించిన రాజు, ప్రదీప్ లు తాము ఎలా క్షయ రోగాన్ని ఎలా చేయించారో అనుభవ పూర్వకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, డి ఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, ఏరియా హాస్పిటల్ డీసిహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, నిక్షయ మిత్రలు, క్షయ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో రాణించాలి

### - ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త*

యువత స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని రాణించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరాచౌక్ సమీపంలో ఫేమస్ బేకరీ అండ్ పార్టీ హాల్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం యువత ఉపాధి అవకాశాల కోసం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపార రంగాల్లో రాణించాలని కోరారు. దేశంలో గొప్ప గొప ్ప వ్యాపారులుగా, పారిశ్రామికవేత్తలుగా ఉన్న ఎంతో మంది చిన్న చిన్న ఉపాధి, వ్యాపార అవకాశాలతోనే ఆర్థికంగా రాణించి గొప్పవారయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఎస్‌ఐ జి.ముత్తయ ్య, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సైదామేస్త్రీ, వల్లపు దాసు కృష్ణ, కోడి ఉపేందర్ యాదవ్, బచ్చలకూరి బాబు, రవినాయక్, అనీఫ్, బేకరీ నిర్వాహకులు పాల్గొన్నారు.





# ఘోర ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ మేరకు మణికంఠ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ... వీరంతా శుక్రవారం అర్ధరాత్రి ఇంటి నుంచి బయలుదేరి మద్యం సేవించారు. తెల్లవారుజామున ఈతకల్లు కోసం పోచంపల్లికు పయనమైనట్లు మణికంఠ తెలిపాడు. అయితే భోజనం చేసేందుకు వెతకగా దొరక్కపోవడంతో మళ్ళీ రంగారెడ్డి జిల్లా కొత్తగూడెంకు వెళ్ళారు. మళ్ళీ పోచంపల్లికు తిరిగి వెళ్తుండగా మార్గమధ్యలోని జలాల్పురం గ్రామ చెరువు కట్టపై కారు అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్ళి మునిగింది. మణికంఠ మాత్రమే ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకోగా ఐదుగురు ఈత రాక పోవడంతో ప్రాణాలు విడిచినట్లు తెలియజేశారు. పోలీసులు మృతదేహాలను వెలికి తీశారు. కాగా మృతులంతా 24 సంవత్సరాలలోపు వయస్సు గల వారే. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతేదేహాలను భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలం వద్ద జలాల్‌పూర్ గ్రామస్తులు నిరసనకు దిగారు. డేంజర్‌గా ఉన్న మలుపు వద్ద సూచికలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలతో రోడ్డుపై వాహనాలు ఎక్కడిక్కడే నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ టాఫిక్ జామ్ అయ్యింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రభాతవార్త

*నాగార్జునసాగర్ డిసెంబర్ 7(నాగార్జునసాగర్ డిసెంబర్ 7)..*

...45 సంవత్సరాల క్రితం పదో తరగతి పూర్తి చేసుకుని విడిపోయిన విద్యార్థులు శనివారం నాడు నాగార్జునసాగర్ లో కలుసుకొని మధురానుభూతులకు లోనయ్యారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో చదువుకొని19781979సంవత్సరములో 10వ తరగతి పూర్తి చేసుకున్నారు. జీవన ప్రయాణంలో తలా ఒక రాష్ట్రంలో తలా ఒక ప్రదేశంలో జీవితంలో స్థిరపడిన మహిళా విద్యార్థులు సాగర్ లోని విజయ విహార్లో కలుసుకొని గంటలు తరబడి చిన్ననాటి రోజులను, జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అహ్లాదకరంగా ఆనందంగా గడిపారు. అనంతరం తాము చదువుకున్న సెయింట్ జోసెఫ్ పాఠశాలకు వెళ్లి తాము ఆటలాడిన తిరిగిన పాఠశాలలో గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు సాగర్ డ్యాం నిర్మాణ సమయంలో ఉద్యోగం చేస్తున్న కారణంగా పదో తరగతి వరకు సెయింట్ జోసెఫ్ పాఠశాలలో చదువుకొని ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్



పూర్తి చేశామన్నారు .సుమారు నాలుగున్నర దశాబ్దాల తర్వాత తాము పుట్టి పెరిగిన చదువుకున్న నాగార్జున సాగర్ కు రావడం తమకెంతో ఆనందాన్నిచ్చిందని అభిప్రాయ వ్యక్తం చేశారు. వీరిలో భారతి ,పద్మజ ,నాగమణి, సుబ్బలక్ష్మి ,లీల ,విజయలక్ష్మి ,సుశీల ,సునీత ,జానకి మహిత, గీత తదితరులు ఉన్నారు.

## విద్యుదాఘాతానికి గురై గృహిణి మృతి

*చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త*

సంపుల్లోని నీటిని ఇంటిపైన ఉన్న ట్యాంకుల్లోకి ఎక్కించే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం చోటు చేసుకుని గృహిణి మృతి చెందిన సంఘటన శనివారం తంగడపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చింతల భారతమ్మ(50) తన ఇంట్లోని నీటిని ఇంటిపైకి ఎక్కించేందుకు మోటార్‌ను ఆన్ చేసి వైర్ పెడుతుండగా విద్యుదాఘాతానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్ల తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## అరుణాచల గిరిప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సేవలు

*డిసెంబర్ 7, ప్రభాతవార్త*

బాలసముద్రం :తమిళనాడులోని అరుణాచల గిరిప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు శుభవా! డిసెంబర్ 15న పౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో జరుగనున్న గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (గిబిళీళిగిది) వరంగల్1 డిపో అందుబాటులోకి తెచ్చింది అని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ డి విజయభాను తెలియజేశారు డిసెంబర్ 13, మధ్యాహ్నం 3:00 గంటలకు హనుమకొండ బస్టాండ్ నుండి బయలు దేరి డిసెంబర్ 14 ఉదయం 6:00 గంటలకు కాణిపాకంలోని శ్రీ విగ్నేశ్వరుని దర్శనం. మధ్యాహ్నం 1:00 గంటలకు వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం. సాయంత్రం అరుణాచలానికి చేరుకుంటుంది అని అన్నారు. డిసెంబర్ 15, గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత మధ్యాహ్నం అరుణాచలం నుండి బయలుదేరుతుంది మీరు ఏ విధంగా అని అన్నారు. డిసెంబర్ 16, ఉదయం శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం దర్శనం అనంతరం హనుమకొండ చేరుకుంటుంది అని అన్నారు. ప్యాకేజీ ధ రపెద్దలకు: ..4,500 పిల్లలకు: ..3,000 ఈ ధరలో సెస్సార్జీలు, టోల్ టాక్సులు, బార్డర్ టాక్సులు కలుపుకొని టూర్ ప్యాకేజీ అందించబడుతుంది అని అన్నారు. రిజర్వేషన్ వివరాలు భక్తులు ముందస్తుగ్గా వెబ్‌సైట్ ద్వారా తమ టికెట్లను బుక్ చేసుకోవచ్చు. అదనంగా, హనుమకొండ బస్ స్టేషన్ లేదా సమీపంలోని గిబిళీళిగిది రిజర్వేషన్ కౌంటర్లలో కూడా టికెట్లు పొందవచ్చు. వివరాల కోసం ఈ క్రింది నంబర్స్ కి సంప్రదించాలి అని అన్నారు. 9959226056 9014169807 ఈ ప్రత్యేక టూర్ ప్యాకేజీని ఉపయోగించుకొని భక్తులు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదించగలరని వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ డి.విజయభాను గారు కోరారు.

## వరంగల్ టు డిపోలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా 68వ వర్ధంతి సందర్భంగా నివాళి

*డిసెంబర్ 7, ప్రభాతవార్త బాలసముద్రం*

:శుక్రవారం వరంగల్ 2 డిపోలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న మాట్లాడుతూ ప్రపంచ దేశాలు హర్షించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ నిమ్నజాతుల కోసం ఎనలేని కృషి చేశారు అని అన్నారు. స్త్రీలకు పురుషులతో సమానంగా హక్కులు కల్పించిన గొప్ప మేధావని, విభిన్న జాతులు భిన్న మతాలు విభిన్న కులాల కోసం అందరికీ సమాన హక్కులు కల్పించి భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారని అన్నారు. కార్యక్రమంలో ఎంఎఫ్ అమల, డిఎం ఆఫీస్ సూపర్నెంట్ సురేష్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ డి.ఎల్. రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ డిపో అధ్యక్ష కార్యదర్శులు సెట్రామ్, ప్రసాద్, వెంకన్న, శ్యాం శివప్రసాద్ మరియు సూపర్వైజర్లు, గ్యారేజ్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల ప్రదర్శన

*నడిగూడెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త.*

మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో శనివారము డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్ లను అధికారులు ప్రదర్శించారు. మండలంలో 148 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 24,500 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. పురుషులు 12,081 మంది, మహిళలు12,418 మంది ఓటర్లుగా నమోదు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, అధికారులు, పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు

## ఐకెపి ధాన్యం బస్తాల తస్కరణ..

*..మోతె .. డిసెంబర్ 7 ప్రభాతవార్త*

..ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం లోడుతో వెళ్తున్న లారీలోని ధాన్యం బస్తాలను తస్కరిస్తూ పట్టుబడిన ఘటన మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామం వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నేరడవాయి ఐకెపి కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యము ను లారీల తో మిల్లుకు తరలిస్తున్నారు. కాగా లారీ డ్రైవర్ జిల్లపల్లి చిరంజీవి మార్గమధ్యలో ఆపి లారీ నుంచి ఆరు బస్తాల ధాన్యమును బంధువైన నవిలె హుస్సేన్ ,ఆటో డ్రైవర్ పూజల భాస్కర్ లతో కలిసి ఆటోలో లోడ్ వేశారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు ఆటోని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. ఐకెపి నిర్వాహకుల ఫిర్యాదు మేరకు నిందితులు జిల్లపల్లి భాస్కర్ ,నవిలె హుస్సేన్, పూజల భాస్కర్లపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగ బీ డీ శర్మ 09 వ వర్ధంతి

### ఆదివాసీ యువత ఉద్యమం లో చేరండి

*కొత్తగూడ డిసెంబర్ 7 ప్రభాతవార్త :*

పేసా చట్టం" రూపకర్త ఆదివాసి హక్కుల కోసం పోరాడిన డా.బ్రహ్మదేవ్ శర్మ (బీడీ శర్మ) ఐఏఎస్ 09 వర్ధంతి కొత్తగూడ గ్రామపంచాయతీ లోని గాంధీనగర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్ మాట్లాడుతూ బి డి శర్మ 19 జూన్ 1931 సంవత్సరంలో ఉత్తర ప్రదేశ్ మురాదాబాద్ లొ జన్మించాడు.1956 సంవత్సరంలో బీడీ శర్మ ఐఏఎస్ గా ఎంపికయ్యారు.1981 సంవత్సరంలో రాజీనామా చేసి 1991 సంవత్సరంలో పదవి విరమణ పొందారు. 1986 నుండి 1991 మధ్య కాలంలో షెడ్యూల్ కులాల మరియు షెడ్యూల్ తెగల చివరి కమిషనర్ గా పని చేశారన్నారు. బ్రహ్మదేవ్ శర్మ( బీడీ శర్మ గ సుప్రసిద్ధులు) ఒక 5,6 దశాబ్దాలపాటు ఈ దేశ పేద ప్రజల గురించి ముఖ్యంగా ఆదివాసుల కొరకు అహో రాత్రులు శ్రమించిన ఒక ఐఏఎస్ అధికారి.బస్తర్ కరెక్ట్ గా ఆయన చేసిన పనులను కథలు కథలుగా ప్రజలు ప్రాంతంలో చెబుతూ ఉంటే జానపద కథానాయకులు గుర్తుకొస్తారు..ఈ విషయాన్ని గురించి క్యాబినెట్లో ప్రధాన మంత్రులకు వివరించేవారు. వాళ్లతో వాదించేవారు. జాతీయ అంతర్జాతీయ వేదికల మీద సవాల్ చేసేవారు. విస్తృతంగా దాని గురించి రాసేవారు. ఎప్పుడు గిరిజనుల, పేదలు, రైతుల సంక్షేమం గురించి ఆలోచించే శర్మ ఎస్టి కమిషన్ కమిషనర్ గా ఆయన ఇచ్చిన రిపోర్టు ఆదివాసులకు ఎంతో న్యాయం చేసిందని చెబుతారు. ఆయన డిసెంబర్ 7 2015 న మరణించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలు జీవోలను క్లుప్తంగా తెలుసుకోవాలంటే సమాజం పట్ల జాతి పట్ల అవగాహన రావాలంటే ఆదివాసి యువత తుడుం దెబ్బలో చేరాలని అన్నారు.పేసా చట్టం నిబంధనలు పేసా (షెడ్యూల్ ప్రాంత పంచాయతీ రాజ్ విస్తరణ చట్టం)1996 ప్రకారం గ్రామ సభలతో పాటు ఇతర పంచాయతీరాజ్ స్థానిక పరిపాలన అధికారలు, సంస్క ృతి సంప్రదాయాలు, మహిళా శిశు సంక్షేమ, చిన్న తరహా నీటి వనరులు, అటవీ ఉత్పత్తులు, మద్యపాన నిషేధం,ఆదివాసుల భూమి హక్కుల పరిరక్షణ, మరియు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి ప్రణాళిక కు బి డి శర్మ గారు కృషిచేసి" పేసా చట్టం రావడానికి కృషి చేశారు. ఏజెన్సీలో 1960 వడ్డీ వ్యాపారం నిషేధం,వడ్డీ వ్యాపార నిబంధన 1960 ప్రకారం ఆదివాసులు అమాయకత్వాన్ని నిరక్షరశాతను ఆసరాగ చేసుకొని వడ్డీ వ్యాపారస్తులు చేస్తున్నటువంటి మోసాలను కూడా అరికట్టడానికి బీడీ శర్మ గారు కృషి చేశారన్నారు.కార్యక్రమంలో తుడుం దెబ్బ అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్,తుడుం ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ డీలర్ ఆదివాసి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, పులి ప్రకాష్, మద్దెల నర్సయ్య,మల్లెల లక్ష్మయ్య, పాయం సూరయ్య, మద్దెల సారక్క,అరేం సంధ్య ఈవో అధ్యక్షురాలు, పాయం రమ తదితరులు పాల్గొన్నారు



## పరకాల డిపోలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి లో ఘన నివాళి

*డిసెంబర్ 7, ప్రభాతవార్త బాలసముద్రం :*

పరకాల డిపోలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి యొక్క 68వ వర్ధంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు శ్రీ లౌడియా గోవర్ధన్ గారి అధ్యక్షతన కార్యక్రమం జరిగినది. కార్య క్రమాన్ని ఉద్దేశించి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ పరకాల డిపో సెక్రటరీ ఈ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం బలహీన వర్గాలకు చెందిన వాడే కాదని ఆయన అందరివాడు అని అన్నారు. అమెరికా అధ్యక్షుడు అయిన డోనాల్డ్ ట్రంప్ గారు తాను గెలిచిన సందర్భంగా వాక్యాన్ని ఇచ్చిన మాటలు ఏమనగా ద బిగ్గెస్ట్ పర్సనాలిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇన్ ద వరల్డ్, ఐ సెల్యూట్,, అని ట్రంప్ అన్నారని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పరకాల డిపో మేనేజర్ రవిచంద్ర మాట్లాడుతూ ప్రపంచ మేధావి, విద్యావంతుడు, మన భారతీయుడు కావడం మన అందరి అదృష్టం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీ సోదర రామకృష్ణ గారు, టి సూర్య గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ. రవీందర్, చైర్మన్ డి. మోహన్, మరియు ట్రెజరర్ ఎం. సునీత, సూపర్వైజర్లు సెక్యూరిటీ సిబ్బంది గ్యారేజ్ సిబ్బంది కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఒక లక్ష నలబై వేలు ఆర్థిక సహాయం అందించిన తోటి ఉపాధ్యాయులు

*కొత్తగూడ డిసెంబర్ 7 ప్రభాతవార్త*

: ఇటీవల గంగారం మండలంలోని ఎంపీపీఎస్ పులసం వారి గుంపు పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు గత నెల 25వ తారీకు లారీ యాక్సిడెంట్లో మరణించడం జరిగింది.నిరుపేద కుటుంబంలో పుట్టిన ఉపేందర్రావు ఎన్నో కష్టాలను ఎదురొడ్డి 45 సంవత్సరాల వయస్సులో ప్రభుత్వ ఉద్యోగం మీద ఉన్న మక్కువతో 2024 డీఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సెలెక్ట్ అయ్యి ఒక నెల కాల వ్యవధిలోనే మరణించడం చాలా దురదృష్టకరమైన విషయం. గంగారం కొత్తగూడ మరియు గూడూరు మండలంలోని ఉపాధ్యాయులు, మరణించిన సంద్ర ఉపేందర్ రావు కుటుంబ సభ్యులకు నేడు ఒక లక్ష 40 వేల రూపాయలను తమ వంతుగా ఆర్థిక సహాయంగా అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కోమట్ల గూడెం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ స్వర్ణకుమారి మరియు ఉపాధ్యాయులు పెనుక వీరస్వామి, బత్తుల శ్రీనివాస్, సువర్ణపాక కృష్ణ, వాసం ప్రభాకర్, పూణేమ్ రామచందర్,ఈసం నరసింహారావు, నెల్లుట్ల భాస్కర్, కల్తీ ఎల్లయ్య,మల్లెల సాంబయ్య,బాబురావు, ఆదినారాయణ, సైదులు, ఆనందరావు ,విజేందర్,వీరులాల్,నరసింహారావు రమేష్, శంకరయ్య పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు.

*శాయంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీ శివమార్కండేయ, శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం సుబ్రహ్మణ్య షష్టిని ఘనంగా వేడుకలు నిర్వహ ించారు. ఆలయ అర్చకులు మార్తా రాజ్ కుమార్ వేదమంత్రోచ్ఛారణ ల మధ్య నాగేంద్ర స్వామికి పంచా మృత అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక

## కొనసాగుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు

నడిగూడెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త.

డిసెంబర్ 2 నుంచి 15 వరకు కొనసాగుతున్న కుష్టు వ్యాధికిలస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ అమర్ నడిగూడెం మండల కేంద్రంలో శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు ఉన్నవారు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్య సిబ్బంది వద్ద నమోదు చేయించుకోవాలని అన్ని మచ్చలు లెప్రసీ వ్యాధి కాదని ఆయన తెలిపారు. 2వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో ఆశా నిర్వహించే ఇంటింటి సర్వేని పరిశీలించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఈ సర్వేను వినియోగించుకొని కుష్టు వ్యాధి బారిన పడకుండా చూసుకోవాలని ఆయన కోరారు. ఒకవేళ కుష్టు వ్యాధిని ఆలస్యంగా గుర్తించిన, గుర్తించిన తర్వాత చికిత్స వెంటనే ప్రారంభించకపోయినా నరాల మీద తీవ్ర ప్రభావం ఉంటుందని, తద్వారా అంగవైకల్యం వస్తుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్,నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి,సుజాత, రాధ, ఆశాలు లక్ష్మీ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

నడిగూడెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త.

నడిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మీర్జా జాన్ బీ అనారోగ్యంతో శనివారం మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మృతికి సంతాపం ప్రకటించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బోళ్ళ నర్సిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుండు చిన శ్రీనివాస్ పందిరి వెంకటరెడ్డి, పల్లపు శ్రీనివాస్, మోలానా, గుండు మహేందర్ తదితరులు పాల్గొన్నారు



## రిలే నిరాహార దీక్ష

నడిగూడెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త.

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్ర సర్వ శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానికంగా ఉద్యోగులు శాంతియుత రిలే నిరాహార దీక్ష చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వము నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. సర్వీస్ క్రమబద్ధీకరించాలని, జీవిత బీమా 10 లక్షలు ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, రిటైర్మెంట్ తర్వాత బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిలే దీక్షకు మండల టిడిపి నాయకులు పల్లపు నాగేశ్వరరావు, థామస్ తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.



## వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

నడిగూడెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త.

సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలో శనివారం జరిగిన ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం లో నడిగూడెం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా కొత్తపల్లి నరహరి నియామకం జరిగింది . ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల రాష్ట్ర అధ్యక్షులు . చింతాబాబు మాదిగ చేతుల మీదుగా నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి నరహరి మాదిగ కు నడిగూడెం మండల అధ్యక్షులుగా నియామక పత్రం అందజేసినారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల వర్గీకరణ జరిగిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు , అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ మొట్ట మొదట తెలంగాణ రాష్ట్రంలోనే జరుపుతానని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు రాష్ట్రాలలో వర్గీకరణ జరుగుతున్నప్పటికీ రాష్ట్రంలో జరపకపోవడం మాదిగలని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ , తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి , కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం మాదిగ , తాజా నడిగూడెం మండల అధ్యక్షుడు కొత్తపల్లి నరహరి మాదిగ , కొత్తపల్లి నాగేశ్వరరావు . కొత్తపల్లి సురేష్ , సంతోష్ , బండారి వెంకటేష్ , సుధాకర్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి..

కోదాడ , డిసెంబర్ 7, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన కోదాడ కోర్టులలో నిర్వహించే లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి , మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కే. సురేష్ కోరారు. లోక్ అదాలత్ నిర్వహణ పై శనివారం కోర్టులో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు అధ్యక్షతన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ పై కక్షిదారులకు న్యాయవాదులు, పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు. రాజీ పడతగిన కేసులలో ఇరు వర్గాలు రాజీ పడి తమ కాలాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవకడమే కాక, వివాదాలు లేకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. భవ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఏపీ పీ లు సిలివేరు వెంకటేశ్వర్లు, కల్యాణి, సీనియర్ న్యాయవాదులు సాధు శరత్ బాబు, నాళం రాజన్న, మందా వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీధర్, జూనియర్ న్యాయవాదులు శరత్ కుమార్ , ఆవుల మల్లికార్జున్, ఎస్ ఐ లు రంజిత్ రెడ్డి, అనిల్ రెడ్డి, ఏ ఎస్ ఐ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## సాంకేతికలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి...

### కిట్స్ కళాశాల లో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు.......

కోదాడ, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జేఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్ కేపి సుప్రీతి అన్నారు. శనివారం స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 20 24 సంవత్సరాలకు చెందిన విద్యార్థులకు






నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సాంకేతిక విద్యలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని సూచించారు. విలువలతో కూడిన విద్యను పొందాలన్నారు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేట్లుగా పట్టాలు పొందడం గర్వకారణం అన్నారు ఇదే స్ఫూర్తితో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్య ను అందించేందుకే కళాశాలను స్థాపించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థినీలు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ, రామరాజు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి,జనార్ధన్ శివాజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల ప్రదర్శన

నడిగూడెం, డిసెంబర్ 7, ప్రభాతవార్త.

మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో శనివారము డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్ లను అధికారులు ప్రదర్శించారు. మండలంలో 148 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 24,500 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. పురుషులు 12,081 మంది, మహిళలు12,418 మంది ఓటర్లుగా నమోదు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, అధికారులు, పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.



## హరికిషన్ జ్ఞాపకార్థం వృద్ధులకు దుస్తుల పంపిణీ

*మునగాల డిసెంబర్ 7 (ప్రభాతవార్త)*

మునగాల చెందిన పత్రిక విలేఖరి, సిపిఐ నాయకులు చిల్లంచర్ల హరికిషన్ జ్ఞాపకార్థం శనివారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ మాట్లాడుతూ, వృద్ధాశ్రమంలో ఎలాంటి ఆదరణకు నోచుకోకుండా ఉన్నటువంటి వృద్ధులకు తమ సోదరుడు హరికిషన్ జ్ఞాపకార్థం వస్త్ర దానం చేసినట్లు తెలిపారు. హరికిషన్ పేరుతో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఆదుకునే విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో హరికిషన్ సతీమణి చిల్లంచర్ల మణి, కుమారుడు సాయిరఘు, కుటుంబ సభ్యులు చిల్లంచర్ల ఠాగూర్ బాబు, ప్రభాకర్, గిరి అక్కలు చెల్లెలు అనాథాశ్రమం నిర్వాహకురాలు విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీలో ఎన్నిక జాబితా ఏర్పాటు

*మునగాల డిసెంబర్ 7 (ప్రభాతవార్త)*

మునగాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల జాబితా ఏర్పాటుచేసి గ్రామపంచాయతీలో పొందుపరిచినట్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయాలు తెలిపారు. గ్రామపంచాయతీ ముందు ఏర్పాటు చేసే జాబితాను శనివారం కార్యదర్శులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ రెండో విడత సాధారణ ఎన్నికలు మునగాల మండలం పరిధిలో గల 22 గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రచురించనున్నట్లు తెలిపారు. మునగాల మండలం 22 గ్రామపంచాయతీలో మొత్తం 210 వార్డులు ,18028 పురుష ఓటర్లు, 18943 స్త్రీ ఓటర్లు, మొత్తం 36,971 ఓటర్లకి 200 ఓటర్లు తో 139 పోలీస్ స్టేషన్లో, 200 నుండి 400 ఓటర్లు తో 68 పోలీస్ స్టేషన్లో 400 ఓట్లు పైనున్న 3 పోలింగ్ స్టేషన్లు తెలిపారు. కలెక్టర్ ఆమోదంతో మొత్తం 210 పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రచురించినైనది అన్నారు 210 పోలింగ్ స్టేషన్లో ముసాయిదా పోలింగ్ స్టేషన్లోని పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో వెంటనే రాతపూర్వకంగా అందజేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ధారా శ్రీనివాస్ మరియు పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



## నేడు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

*కోదాడ, డిసెంబర్ 7, (ప్రభాతవార్త)*

పట్టణానికి చెందిన వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు యిమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఆదివారం ఉదయం స్థానిక బస్టాండ్ ఎదురుగా గల బాలుర ఉన్నత పాఠశాలలో ఈ క్యాంపును నిర్వహించనున్నట్లు వారు తెలిపారు ఈ క్యాంపు నందు సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వనున్నట్లు వారు తెలిపారు దగ్గు జలుబు ఆస్తమా కీళ్ల నొప్పులు మోకాలి నొప్పులు చర్మ సమస్యలు తదితరాల పరీక్షలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు కోదాడ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్షలు

*చండూరు,డిసెంబర్7,(ప్రభాతవార్త):*

సమగ్రశిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరసన దీక్ష రెండవ రోజు శనివారం



కొనసాగింది. ఈ సందర్భంగా వారి దీక్షకు చండూరు పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షులు ఎడ్ల భిక్షం, ప్రధాన కార్యదర్శి మాదగోని వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు కళ్లెం వెంకట్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు పి. యాదయ్య, జిల్లా బాధ్యులు ఎం. నర్సింహారావు, టిపియుపిఎస్ సంఘ మడల అధ్యక్షులు దోటి కిషన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పి. బాల స్వామి, బావాండ్ల వీరేశం హాజరై మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సి సిబ్బంది, కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి షష్టి

*చండూరు,డిసెంబర్7,(ప్రభాతవార్త):*

చండూరు మున్సిపాలిటీలోని శ్రీ వల్లి సమేత సంతాన సుబ్రమణ్యేశ్వర



స్వామి షష్టి సందర్భంగా శనివారం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పంచామృతాభిషేకాలు నిర్వహించి ,పూలు పండు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయఅర్చకులు చిలుకూరు శ్రీనివాసులు హోమం పూజారులు పున్న గణేష్, తిరందాసు శ్రీకాంత్, మాజి సర్పంచ్ కోడి గిరిబాబు, పన్నాల శ్యామ్, తాడిశెట్టి సంతోష్, పాలకూరి కిరణ్ దంపతులు విజయ శోభన్‌బాబు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండవరోజుకు చేరిన సమగ్రశిక్ష ఉద్యోగుల దీక్ష

*చింతపల్లి,డిసెంబర్7,(ప్రభాతవార్త):*

చింతపల్లి మండలంలోని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్



చేయాలని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల విద్యావనరుల కార్యాలయం ముందు శాంతియుత రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి రెండోరోజుకు చేరింది. సమగ్రశిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు తమకు టైంస్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా10లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్నవారికి బెనిఫిట్స్ కింత 25 లక్షలు ఇవ్వాలనిఇ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ సమగ్రశిక్ష ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిసిఓ సఫీయొద్దీన్, యంఐఎస్ నరేష్, సిఆర్‌పిలు సైదులు, లక్ష్మి, పిటిఐలు లలిత, రుద్రమదేవి, ఐఆర్పిలు వరదాచార్యులు, నరసింహారావు, మెసెంజర్ మహేష్, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## కేతావత్ బిచ్యనాయక్ మృతి బాధాకరం

*చింతపల్లి,డిసెంబర్7,(ప్రభాతవార్త):*

చింతపల్లి మండలం ప్రశాంతపురి తండ గ్రామానికి చెందిన కేతావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రశాంతపురి తండాలో బిచ్యనాయక్ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కేతావత్, బిల్య నాయక్, కేతావత్ జగన్‌నాయక్, తదితరులు ఉన్నారు.

## బిజెపి కార్యకర్తల అరెస్టు సిగ్గుచేటు ...చెనమోని రాములు

*చింతపల్లి,డిసెంబర్7,(ప్రభాతవార్త):*

బిజెపి కార్యకర్తలను అరెస్టు సిగ్గుచేటని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అన్నారు. నల్లగొండలో బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి నాయకులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చెనమోని రాములు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలను అరెస్టులు, అక్రమ



నిర్బంధాలు చేస్తే తప్ప రాష్ట్రంలో ముఖ్యమంత్రి పర్యటించే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. అప్పుడు కెసిఆర్ చేస్తున్న తప్పే ఇప్పుడు రేవంత్‌రెడ్డి చేస్తున్నారన్నారు. నల్లగొండలో బహిరంగసభకు విచ్చేస్తున్న రేవంత్‌రెడ్డి బిజెపి కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేయించడం సిగ్గు చేటని ,జిల్లా ప్రజలకు ఏమి ఉద్ధరించారని నల్లగొండకు వస్తున్నారని ప్రశ్నించారు. బహిరంగ సభలు నిర్వహించి గొప్పలు చెప్పుకోవడం కాదు భవిష్యత్తులో కెసిఆర్‌కు పట్టిన గతే నీకూ పట్టబోతుందని హెచ్చరించారు. అరెస్టు అయినవారిలో బిజెపి చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి నల్ల సైదులు, బిజెవైఎం మండల అధ్యక్షులు శ్రీశైలం, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్, నాళ్ల శివకుమార్, రాము, భిక్షం ,తదితరులు ఉన్నారు.

## ప్రజా విజయోత్సవ సభకకు తరలిన కాంగ్రెస్ నాయకులు

*చింతపల్లి,డిసెంబర్7,(ప్రభాతవార్త):*

నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా విజయోత్సవ సభకు చింతపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మహిళలు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆదేశాలమేరకు మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకులనాగభూషణం ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి మొదటిసారిగా నల్లగొండ జిల్లాకు వస్తున్న తరుణంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో బస్సుల ద్వారా తరలి వెళ్లారు. తరలివెళ్లినవారిలో దొంతం సంజీవరెడ్డి, అంగిరేకుల నాగభూషణం, కొండూరు భవాని పవన్‌కుమార్, కాయితి జితేందర్‌రెడ్డి, ముచ్చర్ల యాదగిరి, దాసరి శ్రీనివాస్‌యాదవ్, ఎరుకల వెంకటయ్యగౌడ్, వెంకట నరసింహారెడ్డి, గుణమోని కొండల్ యాదవ్, పలువురు నాయకులు ఉన్నారు.



# పట్టపగలే ఇసుక అక్రమ రవాణా...

**- చోద్యం చూస్తున్న రెవెన్యూ, ఫారెస్టు అధికారులు**

**- యథేచ్ఛగా కొనసాగుతున్న ఇసుక మాఫియా**

*పాల్వంచ క్రైం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాలకు పట్ట పగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అక్రమార్కులు అదును చూసి ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని వాగు నుండి రంగాపురం, నాగారం, పరిసర గ్రామాల నుండి మొదలుకొని, పాల్వంచ పట్టణంలోని మొర్రేడు వాగు నుండి కుంటినాగులగూడెం, పేటచెరువు, జగ్గుతండా, ఎర్రగుంట ప్రాంతాల నుండి ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా కుంటినాగులగూడెం ప్రాంతంలో జాతీయ రహదారి పక్కనే భారీగా ఇసుక నిల్వలు చేసుకొని టిప్పర్లతో ఇతర ప్రాంతాలకు పంపిస్తున్నారు. ఓ కారులో ఇసుక వ్యాపారులు సంచరిస్తూ.. ఇసుక వాహనాలను ఆపిన అధికారులను మేనేజ్ చేస్తున్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి. స్థానిక అధికారుల అండదండలతోనే భారీగా ఇసుక నిల్వలు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత భారీ స్థాయిలో ఇసుక నిల్వలు ఉన్నా ... రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులు ఇటువైపు చూడకపోవటంతో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నెంబరు ప్లేటు లేని వాహనాల్లో ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక వ్యాపారం లాభసాటిగా మారడంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా రోజుకు పదుల సంఖ్యలో ఇసుక వాహనాలు వెళ్తున్నాయి. ఇసుకను తరలిస్తున్న వాహనాలను ఎక్కువగా మైనర్లే నడుపుతున్నారు. ఇసుక వాహనాలను డ్రైవర్లు అతివేగంగా నడపడం వల్ల ఇతర వాహనదారులు, పలు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఓవర్ స్పీడ్‌తో వస్తున్న ఇసుక వాహనాలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలను మైనర్లు డ్రైవింగ్ చేస్తున్న పట్టించుకునే నాథుడేలేడని ప్రజలు వాపోతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ, ఫారెస్ట్ శాఖ అధికారులు తనిఖీలు చేసి ఇసుక వాహనాలను స్వాధీనం చేసుకుని నామమాత్రపు జరిమానాలు విధిస్తూ వదిలేస్తున్నారని, అధికారులు స్పందించి భారీ ఇసుక నిల్వలను, ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



**– చోద్యం చూస్తున్న రెవెన్యూ, ఫారెస్టు అధికారులు...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేకుండా వాళ్ల ఇష్టారాజ్యం అయిపోయింది... పాల్వంచ నడిబొడ్డులో అక్రమ ఇసుక రవాణా చేస్తుండటమే కాకుండా అడిగిన వారిపై రిటర్న్ కేసులు పెడతామని మీడియాను సైతం బెదిరిస్తున్నారు. ప్రజల పక్షాన మాట్లాడే మీడియా నీ సైతం డబ్బులు అడిగావని నేనే రిటర్న్ కంప్లైంట్ చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఎవరి అండ చూసుకొని వాళ్ళు ఇసుక మాఫియాకు పాల్పడుతున్నాంరు.? పాల్వంచ నడిబొడ్డులో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా కళ్ళు మూసుకొని డ్యూటీ చేస్తున్నారా.? తప్పుని తప్పు అని ప్రశ్నించినందుకే రిటర్న్ కేసుల అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని పోషించేదెవరు.? వాళ్లకి ఈ ధైర్యం ఎక్కడిది ప్రజల పక్షాన నిలిచిన వారిపైన కూడా బెదిరింపులా...? ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుకను అరికట్టాలి ఎక్కడో ఒకరు తప్పు చేశారని చెప్పి ఆ తప్పును చూపించి మీడియాను బెదిరించటం సరికాదు ఇప్పటికైనా అధికారులు స్పందించాలని.. ఈ ఇసుక మాఫియా పైన తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నారు...







## అండర్ 14 జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలు

**- కొత్తగూడెం నుంచి ముగ్గురు క్రీడాకారులకు స్థానం**

**- ప్రతిభ కనపర్చిన సాయిసాకేత్, తనిష్క్, జైగణేష్‌లు**

*కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*

అండర్ 14 జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలు శనివారం ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ స్టేడియంలో ఘనంగా జరిగింది. క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చేకూరి వెంకట్, కో ఆర్డినేటర్ ఎండీ మసూద్‌ల ఆధ్వర్యంలో ఈ ఎంపికలను నిర్వహించారు. అయితే ఎంపికలకు హాజరైన క్రీడాకారుల్లో అత్యంత ప్రతిభ కనపర్చిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. అందరికన్నా ఎక్కువ ప్రతిభ కనపర్చిన వారికి మాత్రమే జిల్లా జట్టులో స్థానం కల్పించారు. వారిని మాత్రమే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్



ఆధ్వర్యంలో జరిగే నాకౌట్ టోర్నీకి పంపించనున్నారు. ఇందులో భాగంగా జరిగిన ఎంపికల్లో కొత్తగూడెం క్రీడాకారులు ప్రతిభ కనపర్చారు. తమ సత్తాను చాటుకున్నారు. కొత్తగూడెంకు చెందిన సాయి సాకేత్, తనిష్క్, జై గణేష్‌లు అందరి కన్నా ఎక్కువ ప్రతిభ కనపర్చడంతో కొత్తగూడెం జిల్లా నుంచి ఈ ముగ్గురికి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వీరిని కోచ్‌తో పాటు జిల్లా సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు, పట్టణ ప్రముఖులు అభినందించారు.,

## శ్రీమద్భగవద్గీత దారణ పోటీల్లో మేటి త్రివేణి విద్యార్థులు

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*

స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి విద్యార్థులు తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్తంగా మాస్టర్ ఈకే విద్యాలయం వేదికగా శ్రీమద్భగవద్గీతా ధారణ పోటీల్లో అత్యున్నత ప్రతిభ కనపర్చి సీనియర్ విభాగంలో త్రివేణి విద్యార్థి చిరాగ్ త్రిపాఠి మొదటి బహుమతి, తేజోమయి శ్రీనిజ హాసిని ద్వితీయ బహుమతిని అందుకున్నారు. అదే విధంగా జూనియర్ విభాగంలో కన్సోలేషన్ బహుమతిని యశ్వీ త్రిపాఠి ఇసాధించారు., పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, కృష్ణలు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజ

**-భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావును విమర్శిస్తే సహించేది లేదు**

**-భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లంకా శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా శనివారం ఆ పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యులు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు



అమలు చేయడంలో ముందు వరుసలో ఉన్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో అమలు పరచని రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. 200ల యూనిట్ల ఉచిత కరెంటు తదితర పథకాలు అమలు చేసిందని వారు గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుపై విమర్శలు చేయడం మానుకోవాలని వారు హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో భద్రాచలం డివిజన్ అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకుని వచ్చారో డివిజన్ ప్రజలకు చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను వారు ప్రశ్నించారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరారని, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి నేటి వరకు అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తున్నాడని వారు గుర్తు చేశారు. రాబోయే మూడు నెలల కాలం రాష్ట్రంలో సంక్షేమ పథకాల జాతర జరుగుతుందని, సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మట్టా శివాజీ, చందు, శ్రీధర్, కెల్లా శేఖర్, దర్శి సాంబశివరావు, సోడి చంటిబాబు, గడ్డం బాలాజీ, బత్తుల శోభన్, లంకా ప్రసాద్, మద్ది శ్రీను, శివరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన విజయోత్స వేడుకలు

**-కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం**

*సారపాక, ప్రభాతవార్త :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామం లో రైతు వేదికలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ వేడుకల సందర్భంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలలో ముఖ్యఅతిథిగా విచ్చేసి 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం అందజేశారు. అనంతరం బ్యాంకు లింకేజీ ద్వారా డ్వాక్రా మహిళలకు రూ.6.77 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే... మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ప్రజల నెత్తిపై భారం మోసిందని దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుందని రానున్న పంచాయితీ ఎన్నికలలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ విజయ శంఖం మోగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజాహీద్, ఎంపీడీవో జమలారెడ్డి, తదితర ప్రభుత్వ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంఘటిత,అసంఘటిత రంగాల కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**మాడుగులపల్లి, నవంబర్ 07 ప్రభాత వార్త :**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి సంఘటిత, సంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్టు వ్యవస్థను తొలగించి ఉద్యోగ భద్రత కల్పించాలని,ఇట్టి సమస్యలన్నింటినీ ప్రభుత్వ తరపున ముఖ్యమంత్రితో చర్చించి అతి తక్కువ సమయంలో సమస్యలకు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని టీపీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న ఐఎన్టీయూసీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ నూకపంగ నాగయ్య ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ రమేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఖలీల్, వైస్ ప్రెసిడెంట్ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



---

# సమగ్ర శిక్ష ఉద్యోగుల రెండు రోజుల నిరసన దీక్ష

**కేతేపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలంలోని స్థానిక మండల వనరుల కేంద్ర నందు విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన దీక్షలుచేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో 10వ తేది నుండి నివధిక సమ్మెకు వెళ్తామని తెలియజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరణ చేసి మాకు న్యాయం చేయాలని ఆ సంఘం జిల్లా గౌరవ సలహాదారులు స్థానిక కెజిబివి స్పెషల్ ఆఫీసర్ వసంత తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన దీక్షకు పిఆర్‌టియు టిఎస్, టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్, టిపియుఎస్ సంఘాలు మద్దతు తెలిపారు. పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ ప్రభుత్వం పరిష్కరించాలని అలాగే విద్యాశాఖలు ఉద్యోగులు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. వీరికి ఖచ్చితంగా సంఘీభావంగా ఉంటామని తెలిపారు. టిస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జయసాగర్ మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ సంఘం మీ సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు మేము పోరాటాలు చేస్తామని తెలిపారు. టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని తెలియజేశారు.టిపియుఎస్ మండల బాధ్యులు అమరేందర్ మాట్లాడుతూ మా సంఘం తరపున మీ అందరికీ న్యాయం జరిగేలా పోరాటాల్లో ముందు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెంట్ కుశలవ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జెల్ల రమేష్, సత్యనారాయణ, రాంప్రసాద్, సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బంటు రవి, సిఆర్‌పి ఆవుదొడ్డి మల్లయ్య, కోఆర్డినేటర్ పొన్న సైదులు, పిటిఐలు,రేవతి, కెజిబివి పిజి సిఆర్‌టి ఉమాదేవి, సిఆర్‌టిలు సబిత, శ్రీదేవి, క్రాఫ్ట్ టీచర్ రామేశ్వరి, కెజిబివి నాన్ టీచింగ్ స్టాఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## జలాల్ పూర్ చెరువు కట్టపై గ్రామస్తుల ధర్నా

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామం చెరువు కట్ట మూలమలుపు వద్ద శనివారం తెల్లవారుజామున కారు చెరువులోకి దూసుకెళ్లి ఐదుగురు యువకులు మృతి చెందడంతో ప్రతినిత్యం ప్రమాదాలకు నిలయం కావడంతో గ్రామస్తులంతా చెరువు కట్టపై ధర్నా నిర్వహించారు. సందర్భంగా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తక్షణమే చెరువు కట్ట రోడ్డు వెడల్పు చేయాలని మూలమలుపు వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని చెరువు కట్ట వెంట ప్రహరీ ని నిర్మించాలని, అతివేగంగా వాహనాలు వెళ్లకుండా స్పీడ్ బ్రేకర్లను వేయించాలని అదేవిధంగా భారీ కేట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నటన స్థలానికి చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి , తహసిల్దార్ మహేందర్ రెడ్డి,సిఐ రాములు ,ఎస్సై భాస్కర్ రెడ్డి చేరుకొని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామనడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బైరు బాలరాజు గౌడ్,గ్రామ నాయకులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,గోరంటి ప్రదీప్ రెడ్డి,పాలకుర్ల కుమార్ గౌడ్,కేసారం సురేందర్ రెడ్డి,గుండ్ల రమేష్ ముదిరాజ్,భాస్కర్ ముదిరాజ్,దర్శన్ ముదిరాజ్,శ్రీరాములు ముదిరాజ్,పాలకుర్ల నవీన్ గౌడ్,బైరు శివాజీ గౌడ్,ఉపేందర్ గౌడ్,మల్లేష్ గౌడ్,భరత్ గౌడ్,కొయ్యడ శ్రీకాంత్ గౌడ్,గణేష్ గౌడ్,పిట్ట ప్రశాంత్ రెడ్డి,గుండ్ల పరమేష్ ముదిరాజ్,దినేష్ గౌడ్,శశిధర్ రెడ్డి,క్రాంతి కుమార్ గౌడ్,ఆకాష్ ముదిరాజ్,ఊర రామచంద్రం,మక్బూల్ మరియు గ్రామంలోని యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజయోత్సవ సభకకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**చింతపల్లి,డిసెంబర్7,ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా విజయోత్సవ సభకు చింతపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మహిళలు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆదేశాలమేరకు మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకులనాగభూషణం ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి మొదటిసారిగా నల్లగొండ జిల్లాకు వస్తున్న తరుణంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో బస్సుల ద్వారా తరలి వెళ్లారు. తరలివెళ్లినవారిలో దొంతం సంజీవరెడ్డి, అంగిరేకుల నాగభూషణం,కొండూరు భవాని పవన్‌కుమార్,కాయితి జితేందర్‌రెడ్డి ,ముచ్చర్ల యాదగిరి, దాసరి శ్రీనివాస్‌యాదవ్, ఎరుకల వెంకటయ్యగౌడ్, వెంకట నరసింహారెడ్డి,గుణమోని కొండల్ యాదవ్, పలువురు నాయకులు ఉన్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**చింతపల్లి,డిసెంబర్7,ప్రభాతవార్త:**

చింతపల్లి మండలంలోని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల విద్యావనరుల కార్యాలయం ముందు శాంతియుత రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి రెండోరోజుకు చేరింది.సమగ్రశిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు తమకు టైంస్కేల్ ఇవ్వాలని,ప్రతి ఉద్యోగికి జీవిత బీమా10లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్నవారికి బెనిఫిట్స్ కింత 25 లక్షలు ఇవ్వాలనిఇ డిమాండ్ చేశారు.రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ సమగ్రశిక్ష ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిసిఓ సఫీయొద్దీన్, యంఐఎస్ నరేష్,సిఆర్‌పిలు సైదులు,లక్ష్మి,పిటిఐలు లలిత, రుద్రమదేవి, ఐఆర్పిలు వరదాచార్యులు,నరసింహారావు, మెసెంజర్ మహేష్,సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల అరెస్టు సిగ్గుచేటు

**చింతపల్లి,డిసెంబర్7,ప్రభాతవార్త:**

బిజెపి కార్యకర్తలను అరెస్టు సిగ్గుచేటని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అన్నారు.నల్లగొండలో బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి నాయకులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా చెనమోని రాములు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలను అరెస్టులు,అక్రమ నిర్బంధాలు చేస్తే తప్ప రాష్ట్రంలో ముఖ్యమంత్రి పర్యటించే పరిస్థితి లేదని ఏద్దేవా చేశారు. అప్పుడు కెసిఆర్ చేస్తున్న తప్పే ఇప్పుడు రేవంత్‌రెడ్డి చేస్తున్నారన్నారు.

నల్లగొండలో బహిరంగసభకు విచ్చేస్తున్న రేవంత్‌రెడ్డి బిజెపి కార్యకర్తలను ఎక్కడిక్కడ అరెస్టు చేయించడం సిగ్గు చేటని ,జిల్లా ప్రజలకు ఏమి ఉద్దరించారని నల్లగొండకు వస్తున్నారని ప్రశ్నించారు.బహిరంగ సభలు నిర్వహించి గొప్పలు చెప్పుకోవడం కాదు భవిష్యత్తులో కెసిఆర్‌కు పట్టిన గతే నీకూ పట్టబోతుందని హెచ్చరించారు.

అరెస్టు అయినవారిలో బిజెపి చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి నల్ల సైదులు, బిజెవైఎం మండల అధ్యక్షులు శ్రీశైలం,బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్,నాళ్ల శివకుమార్,రాము,భిక్షం ,తదితరులు ఉన్నారు.




## చోరికి గురైన అంబులెన్స్ వాహనం

**కేతేపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త:**

హయత్‌నగర్ సన్‌రైజ్ హాస్పిటల్ ముందు అంబులెన్స్ వాహనాన్ని చోరీ చేసి విజయవాడ వైపు పారిపోతున్న ఒక దొంగ పట్టుకునేందుకు హైవేపై పోలీసులు అలర్ట్ అయి హయత్ నగర్ నుంచి టేకుమట్ల దాకా ముప్పుతిప్పలు పెట్టి అంబులెన్స్ సైరన్‌తో రయ్ రయ్ మంటూ అతి



వేగంగా పరారవుతున్న దొంగను చిట్యాల వద్ద పట్టుకునే క్రమంలో చిట్యాల ఏఎస్ఐ జాన్‌రెడ్డిని ఢీకొట్టి పారిపోయిన దొంగ జాన్‌రెడ్డి పరిస్థితి విషమంగా ఉంది. చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్ గేట్ వద్ద మేము బారికేడ్స్ పెట్టగా గేట్‌ను ఢీకొట్టి పారిపోయిన దొంగను సూర్యాపేట టేకుమట్ల వద్ద రోడ్డుకు అడ్డంగా లారీలు పెట్టి దొంగను కేతేపల్లి ఎస్ఐ శివతేజ, పోలీసు సిబ్బంది పట్టుకోవడం జరిగింది. నిందుతుడి వివరాలు ఇలా ఉన్నాయి అతని పేరు రావుల వెంకట రామనర్సయ్య అని అతడిది బయ్యారం, ఖమ్మం అని ప్రస్తుతం అతడు హయత్‌నగర్‌లో ఉంటాడని తెలిసింది. పట్టుబడ్డ నిందితుడు గతంలో పలు చీరి కేసులలో ఉన్నాడని తెలిపారు. నిందితుడిని హయత్ నగర్ పోలీసులకు అప్పగించడం జరిగింది.

## యాదగిరీషుని సేవలో ఏపీ హై కోర్టు న్యాయమూర్తి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి ప్రతాప కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న వీరికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు స్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లను గావించారు. అనంతరం ముఖ మండపంలో శాలువాతో సన్మానించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని, మెమోంటోను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# భారతీయులంతా హిందువులే

రాజాపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

భారతీయులంతా హిందువులేనని, బంగ్లాదేశ్ లోని హిందువుల మీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ, ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ని వెంటనే విడుదల చేయాలని రాజపేట మండల ఏబీవీపీ మహిళా విభాగం కన్వీనర్ ఎండి ఆఫ్రిన్ తెలిపారు. శనివారం రాజపేట మండలంలో హిందూ మహిళా శక్తి ఆధ్వర్యంలో బుల్లెట్ మాధురి చంద్ర నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనగా రాజపేట పట్టణంలో ఈ సందర్భంగా వలు భజన బృందం , ఇస్కాన్ , సేవికా సమితి, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, ఆలయ కమిటీలు, ఏబీవీపీ, స్థానిక కళాశాల విద్యార్థులు పాల్గొన్న సందర్భంగా మహాత్మా గాంధీ కోడలు వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు అందరూ చప్పట్లతో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హిందూ మహిళా శక్తి నిర్వాహకులు బూరుగు రాణి, కట్కూరి పావని, విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి సాహసంయోజక కటకం భాగ్యలక్ష్మి, బూరుగు మోనిక, హరే రామ హరే కృష్ణ భక్తమండలి ప్రధాన కార్యదర్శి, భోగ నిర్మల, ఉపాధ్యక్షురాలు భోగ వసంత, కర్రే రమ్య , లావణ్య, రమాదేవి, లక్కాకుల మాధవి, ప్రవలిక, శెట్టి , వట్టిపల్లి పావని దేవి దాసి శృతి ప్రియా దాస్, ఉట్కూరి అశోక్ గౌడ్, దాచేపల్లి రాజు, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, బింగి శ్రీనివాస్, బిళ్ళ లాలయ్య, బూరుగు శేఖర్ రెడ్డి, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, మెందు భగవాన్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, మర్క శివ, పారుపల్లి సంజీవ్,ఐరేని శ్రీధర్, విశ్వహిందూపరిషత్ కార్యదర్శి ఇమ్మడి ఓం ప్రకాష్. వి. హెచ్. పి.అధ్యక్షులు బోగా జ్ఞానేశ్వర్. రాజాపేట బజరంగ్ దళ్ సంయోజక్ సట్టు నాని, వి. హెచ్. పి.యాదాద్రి జిల్లా సహకార్యదర్శి బూర్గు సంతోష్ రెడ్డి. బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్, గుర్రం పాండు, కృష్ణ ,కరుణాకర్, అనిల్, తిరుమల విజయ, రేణుకా,కవిత, అరుణ, తదితరులు పాల్గొన్నారు..




# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

తుర్కపల్లి ,డిసెంబర్ 7 ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల నాయకుడిగా ఆలేరు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు బీసీ కోటాలో మంత్రి పదవిని ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొనకెన వెంకటేష్ యాదవ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాములో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరంతరం ఎండ కడుతూ ప్రజల్లో మమేకమై బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. ఆలేరు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు

# దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు దోహదపడతాయి

## ఎస్సై రవిందర్ నాయక్

నేరేడుచర్ల, డిసెంబర్ 7 ప్రభాతవార్త.

దొంగతనాల, అసాంఘిక కార్యకలాపాలానివారణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు, శనివారం మండలంలోని కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామస్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, ఏదైన నేరాలు, ఘర్షనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందుతులను వెంటనే గుర్తించడానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపీ చరసాని మాధవరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొడాలి భాస్కరరావు తో పాటు గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# జిల్లాకు నవోదయ పాఠశాల మంజూరు పై బిజెపి శ్రేణుల హర్షం

..తుంగతుర్తి డిసెంబర్ 7 ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 7 నవోదయ పాఠశాలలు మంజూరు చేయడం పట్ల శనివారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ గత30 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గత కేంద్ర ప్రభుత్వాలు ఒక్క నవోదయ పాఠశాల మంజూరు చేయనప్పటికీ నరేంద్ర మోడీ చొరవ తీసుకొని కేంద్రీయ నవోదయ పాఠశాలల్ని తెలంగాణలో నెలకొల్పడం సంతోషదాయకమని అన్నారు. జిల్లాకు మంజూరు అయినటువంటి నవోదయ పాఠశాలను వెనుకబడినటువంటి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్, మాజీ ఎంపీటీసీ ఉప్పుల లింగయ్య, మాజీ సర్పంచ్ అంబటి రమేష్ , రఫీక్, ఎల్లబోయిన బిక్షం, కత్తుల నరేష్, నాగరాజు, సాయికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఐకెపి ధాన్యం బస్తాల తస్కరణ.

...మోతె .. డిసెంబర్ 7 ప్రభాతవార్త.

.ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం లోడుతో వెళ్తున్న లారీలోని ధాన్యం బస్తాలను తస్కరిస్తూ పట్టుబడిన ఘటన మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామం వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నేరడవాయి ఐకెపి కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యము ను లారీల తో మిల్లుకు తరలిస్తున్నారు. కాగా లారీ డ్రైవర్ జిల్లపల్లి చిరంజీవి మార్గమధ్యలో ఆపి లారీ నుంచి ఆరు బస్తాల ధాన్యమును బంధువైన నవిలె హుస్సేన్ ,ఆటో డ్రైవర్ పూజల భాస్కర్ లతో కలిసి ఆటోలో లోడ్ వేశారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు ఆటోని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. ఐకెపి నిర్వాహకుల ఫిర్యాదు మేరకు నిందితులు జిల్లపల్లి భాస్కర్ ,నవిలె హుస్సేన్, పూజల భాస్కర్లపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సిఎంను సన్మానించిన చైర్మన్ మోహన్ రెడ్డి

నార్కట్పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నార్కట్పల్లి మండలంలోని గోపులాయిపల్లి గ్రామంలో ఉన్న హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఘనంగా సత్కరించి దేవాలయ చిత్రపటాన్ని అందజేశారు.రాష్ట్రంలో యాదగిరిగుట్ట తరువాత సువిశాల క్షేత్రమైన వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయాన్ని ఇటీవల 2023లో శ్రీ కంచి కామకోటి పీఠం జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి విచ్చేసి వారిజాల వేణుగోపాల స్వామి క్షేత్రాన్ని సందర్శించి ఇక్కడి వాతావరణం ధార్మికతకు అనుకూలంగా ఉందని, ఇక్కడ శంకర మఠం, భక్తుల సందర్శనార్థం సరస్వతీ సహిత శంకరాచార్య విగ్రహాలను, మరియు శిల్పశాస్త్ర పాఠశాలను ఏర్పాటు చేయమని సూచించారని, కనుక ప్రభుత్వ సహకారంతో మఠం, విగ్రహాలు మరియు శిల్పశాస్త్ర పాఠశాల నిర్మాణములు, భక్తుల సౌకర్యార్థం కొన్ని వసతుల ఏర్పాటుకు నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం నార్కట్పల్లి మండలానికి హరిహరులు ఒక పక్క విష్ణుఆలయం, మరో ప్రక్కన పరమశివుడు ఉన్నాడని, తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ప్రతి నెల అమావాస్య సందర్భంగా లక్షల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని, ఈ రెండు దేవాలయాలను రాష్ట్ర ధార్మిక పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరిచేందుకు తగిన నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని, అదే విధంగా ఈ రెండు మహిమాన్విత క్షేత్రాలను ఒక సారి దర్శించాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న కోమటి రెడ్డి బ్రదర్స్ ను అభినందిస్తూ త్వరలో గోపలాయిపల్లి, చెర్వుగట్టు క్షేత్రాలను సందర్శించి స్వామి వారి ఆశీస్సులు తీసుకుంటానని అదే విధంగా ఆయా క్షేత్రాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.చైర్మన్ తో పాటు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,రాజ్గోపాల్ రెడ్డి, పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ పవన్ రెడ్డి , ఆలయ అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపి జనార్దన్ మృతి పట్ల వెన్రెడ్డి రాజు దిగ్భ్రాంతి

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

సంస్థాన్నారాయణపురం మండల మాజీ ఎంపిపి మంచికంటి జనార్దన్గుప్తా(90) మృతి పట్ల మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఆయన ఈ ప్రాంతానికి వ్యాపారవేత్తగా, ఎంపిపిగా, కాంగ్రెస్ నాయకుడిగా అందించిన సేవలను కొనియాడారు.



# హిందూ మహిళా శక్తి ఆధ్వర్యంలో రాజపేటలో భారీ ప్రదర్శన.

. రాజాపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

బంగ్లాదేశ్ లోని హిందువుల మీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ, ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాజపేట మండలంలో హిందూ మహిళా శక్తి ఆధ్వర్యంలో బుల్లెట్ మాధురి చంద్ర నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనగా వివేకానంద విగ్రహం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వలు భజన బృందం , ఇస్కాన్ , సేవికా సమితి, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, ఆలయ కమిటీలు, ఏబీవీపీ, స్థానిక కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల నుండి పాల్గొన్న వారు మాట్లాడుతూ కణం కణం హిందుత్వానికి సమర్పణం అంటూ ప్రసంగించారు... హిందూ మహిళా శక్తి రాజపేట గడికోటల మధ్య ప్రతిధ్వనించే విధంగా మారు మ్రోగినా నినాదాలు ప్రతి ఒక్కరిని కదిలించాయి.. గుర్రం పాండు, కృష్ణ ,కరుణాకర్, అనిల్, తిరుమల విజయ, రేణుకా,కవిత, అరుణ, తదితరులు పాల్గొన్నారు.. ప్లకార్డు ధరించి జెండాలు చేత పట్టుకొని హిందూ బంధువులందరూ పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు.

# బీర్ల ఆధ్వర్యంలో ఆలేరు ఎంతో అభివృద్ధి

రాజాపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

గతంలో ఎన్నడు లేని విధంగా కేవలం సంవత్సర కాలంలోనే ఆలేరు నియోజకవర్గం, రాజపేట మండలం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరిగిందని రాజపేట మండల కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సురేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇతర పార్టీలు సైతం బీర్ల ఐలయ్య అభివృద్ధి ప్రజలతో మమేకమై నిత్యం గ్రామాలలో తిరుగుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ అభినందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు అభివృద్ధి చేస్తున్న బీర్ల ఐలయ్యకు ప్రజల పక్షాన ఆయన కృతజ్ఞతలు చెప్పారు ఈ కార్యక్రమంలో బిల్ల శ్రీనివాసులు, నర్సట్టి కనకయ్య తదితరులు ఉన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ రాజాపేట మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక.

రాజాపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజపేట మండల శాఖ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా రాపోలు మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గా జాల మహేందర్ , ఉపాధ్యక్షులుగా దార్ల రామకృష్ణ, కిలారి ధనలక్ష్మి , కోశాధికారిగా ఎం .ఏ .అఖిల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు మెతుకు సైదులు , ఎన్నికల అధికారిగా జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జూకంటి కరుణాకర్ లు వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం పోరాడుతామని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి కమిటీ నివేదికను తెప్పించుకొని కొత్త పిఆర్సి ని అమలు చేయాలని, 10,000 పిఎస్ హెచ్ఎం పోస్టులను వెంటనే ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని అన్నారు.

## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం: వంశీ గౌడ్

*బీబీనగర్ డిసెంబర్ 7, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యపరుస్తూ విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలేదని బి ఆర్ఎస్ మండల విద్యార్థి విభాగ అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నా లు అన్నారు. మండలంలోని జమిలాపేట గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించి మధ్యాహ్న భోజనం అందించే తీరును పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, పాఠశాలలోని మౌలిక వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యతోపాటు విద్యార్థులకు క్రీడలు కూడా అంతే అవసరం. పాఠశాలలో పి ఈ టి లు లేక పోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాలల్లో భోజనం కోసం సన్న బియ్యం తో భోజనాన్ని అందించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఎక్కడ చూసినా గురుకులాలలోని విద్యార్థులు కల్తీ భోజనం తిని అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు కడెం కిరణ్ కుమార్, బండమీది భాను గౌడ్, ఎరుకల క్రాంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహా పడిపూజ:

*బీబీనగర్ డిసెంబర్ 7, ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామంలో ఆరు ముల్ల భాస్కర్ గురు స్వామి గృహంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల శరణు గోషతో మార్మోయింది. శనివారం అయ్యప్ప స్వామి గురుస్వాముల సాగర్ గురుస్వామి, రాజ మల్లేష్ గురు స్వామి, శ్రీరామ్ గురు స్వామి, మంత్రోచ్చరణల మధ్య సాగింది. ప్రత్యేక వేదికపై అయ్యప్ప గణపతి సుబ్రహ్మణ్య ఉత్స వమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకం నిర్వహించి, అర్చన అష్టోత్తర శతనావలి జరిపారు. పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు చేసిన భజనలతో ఆ ప్రాంతం భక్తి గీతాలతో మారు మోగింది. అంతకుముందు భాస్కర్ గురు స్వామి తన తల్లిదండ్రులు ఆరు ముళ్ళ మంగమ్మ బాలరాజుల పాదపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగ సుదర్శన్ గురు స్వామి, పంజాల జంగయ్య, గురుస్వామి శివగల్ల ఇస్తారి గురుస్వామి, దేశం శ్రీకాంత్ గురు స్వామి, దండం ప్రభాకర్ గురు స్వామి, రావుల నవీన్ గురుస్వామి, మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య, మాజీ సర్పంచులు కడెం లతా రాజేష్ బాబు, సుర్వి వేణు గౌడ్, దేవరకొండ వేణుగోపాల్ స్వామి, మాజీ ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, నాయకులు చింతల సుదర్శన్ రెడ్డి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, బండారు ఆగమయ్య గౌడ్, పెంట బోయిన ఎట్టయ్య, సొప్పరి శేఖర్, ఆరు ముళ్ళ బాలరాజు, మురళీకృష్ణ, మీసాల నర్సింహ్మా, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## టి ఎస్ యుటి ఎఫ్ కరపత్రాల ఆవిష్కరణ

*ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 7 ప్రభాతవార్త:*

టీఎస్ యుటిఎఫ్(TSUTF) ఆత్మకూరు (ఎం)మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల. దామోదర్ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల కరపత్రలను విడుదల చేశారు. బీబీనగర్ మండలం కొండమడుగు లో కె ఎస్ ఎన్ ఆర్ (KSNR) గార్డెన్ లో ఆదివారం జరగనున్న టీఎస్ యుటిఎఫ్ జిల్లా 5 వ మహా సభలను జయప్రదం చేయాలని, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సాంస్క ృతికి కమిటీ కన్వీనర్. కట్ట.రమేష్ పిలుపు నిచ్చారు. ఈ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి. నర్సిరెడ్డి , భవనగిరి ఎం.ఎల్.ఎ కుంభం.అనిల్ కుమార్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు తి.ఎల్లయ్య , ప్రధాన కార్యదర్శి దీ.రవి,కోశాధికారి గడ్డం. శీను, ఉపాధ్యక్షులు.తి. సోమయ్య , కార్యదర్శులు మోత్కూరు. కృష్ణ, కోక.వేణు,మోనిక తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ

*బీబీనగర్ డిసెంబర్ 7, ప్రభాతవార్త:*


మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.కసిరెడ్డి వెంకటరమణారెడ్డి పెద్ద అల్లుడు దిప్పిలి రంగనాథ్ రెడ్డి భార్య కీర్తి రెడ్డి రష్మిక రెడ్డి రాశిక రెడ్డి సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ కమిటీ తరఫున సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్, ఆగమయ్య గౌడ్, శ్రీనాథ చారి,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జంగా మహేష్ యాదవ్, దేవాలయ ధర్మకర్తలు ఇటికాల శంకరయ్య, కూనోజు లక్ష్మీనారాయణ,నాశ బోయిన ప్రసాద్, మెరుగు మల్లేష్ గౌడ్, ముద్ద గోని మల్లయ్య మరియు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించిన బొక్క జైపాల్ రెడ్డి

*బీబీనగర్ డిసెంబర్ 7, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ శనివారం పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం పనులను మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు బొక్క జైపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి, బద్దం చంద్రశేఖర్ రెడ్డి, జక్కి నగేష్ తదితరులు పాల్గొన్నారు.






## బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**మాజీ పార్లమెంట్ సభ్యుడు, బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య**

*భువనగిరి రూరల్ డిసెంబర్ 7 ప్రభాతవార్త :*

పార్లమెంటు బిసి బిల్లును ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా కులగలన చేసి స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మాజీ పార్లమెంట్ సభ్యుడు, బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.శనివారం భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,. స్వతంత్రం వచ్చి 70 సంవత్స రాలు గడుస్తున్నప్పటికీ బీసీలు అభివృద్ధి చెందలేదని అన్నారు.బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని పోరాడు తున్నామని అన్నారు. బీసీలకు కుల గణన పేరు చెప్పి కాలయాపనలు చేస్తూ ముసలి కన్నీరు కారుస్తున్నారని,రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా గొర్రెలు, బర్రెలు, పందులు, పెన్షన్లు ఇచ్చి తమ ఓట్లను వాడుకుం



టున్నారని మండిపడ్డారు. కుల గణన జరిపితే వారి వాటాల ప్రకారం రిజర్వేషన్ పెంచలె కాబట్టి కాలయాపన చేస్తూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలి కానీ మన దేశంలో 56 జనాభా కలిగిన ఉన్న బీసీలకు ఇంతవరకు చట్టసభ రిజర్వేషన్లు కల్పించకుండా అణచివేతకు గురవుతున్నామని అగ్రహం వ్యక్తం చేశారు. మనదేశంలో పీడిత కులాలను ఇంకా అణిచివేయడానికి చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలు,వార్డ్ మెంబర్లలో, బీసీ రిజర్వేషన్లకు 20 శాతం నుంచి 40 వరకు పెంచాలని, పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 రాజకీయ రిజర్వేషన్లను కల్పించి బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ భద్రత కల్పించాలని, బీసీ ఆక్ట్ తీసుకురావాలని, ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ పెట్టాలని కోరారు. సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జిల నియామకాలలో ఎస్సీ, ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ పెట్టాలని కేంద్రంలో పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ ఫీజు, రీయింబర్స్మెంట్ స్కీమ్ విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశం పెట్టాలని కోరారు. రాష్ట్రాలకు 80 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో రెండు లక్షల కోట్లు బడ్జెట్ బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల్లో బీసీ కులాలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని కోరారు.ఈనెల పదో తారీఖున బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ రంగ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. బీసీలకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ సంఘం కన్వీనర్ లు గుజ్జ కృష్ణ,పల్లగొర్ల మోదీరాందేవ్,వేముల రామకృష్ణ, నంద గోపాల్, ఉదయ్, జయంతి, రవి యాదవ్, పుట్టా వీరేష్, గుండెబోయిన సురేష్,వంశీ, జంగయ్య,బాలస్వామి,బాలయ్య, పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వ విజయాలపై కళాయాత్ర

*అడ్డగూడూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*

ప్రజాపాలన ప్రజా విజయోత్స వాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, డిపిఆర్ఓ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై సాంస్క ృతిక కళాకారులు శనివారం మండలంలోని జానకీపురం, చిన్నపాడిశాల, చౌల్లరామారం, ధర్మారం గ్రామాల్లో కళాయా త్ర నిర్వహించారు. కార్యక్రమంలో సారథి కళాకారులు మా పల్లె శంకర్, బోనాల నరేందర్, రాచకొండ రంగన్న, మైసొల్ల సురేష్, లింగస్వామి, రాములు, సంధ్య పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్లో పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులు ఎం ఆర్ సి సిబ్బందిని రెగ్యులర్ చేయాలని పి ఆర్ టి యు జిల్లా సీనియర్ నాయకుడు గుడిపాటి కోటయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు మిర్యాలగూడ ఏమ్మార్సీ లో చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కోటయ్య యాదవ్ మాట్లాడుతూ ఎస్ ఎస్ ఎ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును రెగ్యులర్ చేయాలని, ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలని, ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. గత 12 సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో జీవనం గడుపుతున్నారని, హైకోర్టు ఉత్తర్వు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. మిర్యాలగూడ అర్బన్ అధ్యక్షులు రాంరెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి అనేక విధాలుగా కృషి చేస్తున్న ఎస్ ఎస్ ఎ



సిబ్బంది ని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రెగ్యులైజ్ చేసి వారికి మినిమం టైం స్కేల్ ను వర్తింప చేయాలని కోరుతూ, తమ రాష్ట్ర సంఘం తో మాట్లాడి సమస్య పరిష్కారంలో సంఘము పూర్తి మద్దతు ఇచ్చుటకు తమ వంతు కృషి చేస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర,మండల కార్యవర్గ సభ్యులు నాగలత, అభిబా, అలీ, అంజయ్య, సురేందర్, సి ఆర్ పి లు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ఎన్ఆర్ఐ వితరణ

మిర్యాలగూడ, డిసెంబర్ 07 ప్రభాతవార్త

ఏ దేశమేగినా..మన మూలాలను మర్చిపోకుడదన్న సదుద్దేశ్యం తో ... తమ అభ్యున్నతికి బీజం వేస్తూ... ఓనమాలు నేర్పిన ఖి బడి ఖి బాగుండాలంటూ... పాఠశాల అభివృద్ధి లో భాగంగా 4లక్షల రూపాయల ఖర్చుతో కంప్యూటర్ ల్యాబ్ నే ఏర్పాటు చేశాడు మిర్యాలగూడకు చెందిన ఎన్ఆర్ఐ వనమాల దుర్గాప్రసాద్. పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంప్ లోని బకల్వాడి పాఠశాలలో చదువుకున్న వనమాల దుర్గాప్రసాద్ ప్రస్తుతం అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగి గా వున్నాడు. తాను చదువుకున్న పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని, విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ అందాలనే సంకల్పం తో నాలుగు లక్షల రూపాయలు వెచ్చించి ఆరు కంప్యూటర్లను తన మిత్రులు వికాస్, లక్ష్మి సైదిరెడ్డి సురేందర్ రమేష్ సాంబయ్య శ్రీను మమత ల ద్వారా శనివారం పాఠశాలకు అందజేశారు. భీమల కొండ సురేష్ స్మారక కంప్యూటర్ ల్యాబ్ పేరిట పాఠశాలలో ఏర్పాటు చేశారు. ల్యాబ్ ను మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రంగా రంజిత్ సతీమణి మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ బకలవాడి పాఠశాలలో అన్ని వసతులు ఉన్నప్పటికీ కంప్యూటర్ విద్య విద్యార్థులకు అందే పరిస్థితి లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఇదే పాఠశాల పూర్వ విద్యార్థి అయిన



ఎన్ ఆర్ ఐ వనమాల దుర్గాప్రసాద్, మిత్రబృందం స్పందించి కంప్యూటర్లను ఏర్పాటు చేయటం అభినందనీయ మన్నారు. రంగా రంజిత్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సౌకర్యాలనువినియోగించుకొని, విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. పాఠశాలకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు భవిష్యత్తులో కృషి చేస్తామని దుర్గాప్రసాద్ మిత్ర బృందం ప్రకటించారు. విద్యార్థులకు కంప్యూటర్ విద్యను బోధించడానికి ఇన్స్ట్రక్టర్ గా ముందుకు వచ్చిన పాఠశాలకు చెందిన హిందీ సహోపాధ్యాయుడు అబ్దుత్ ఖాన్ ను పలువురు అభినందించారు. కంప్యూటర్ దాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజు శ్రీనివాస్ రెడ్డి, ,పద్మావతి,రాంబాయి, మక్క, దాశివ,నెహ్రూ శ్రీను సునీత,దయాకర్ రెడ్డి, శ్రీనివాస్, పిడి సైదులు,యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# శివాలయంలో పంచ లోహ విగ్రహాలు చోరీ

మిర్యాలగూడ, డిసెంబర్ 07 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణ శివారులోని సాగర్ రోడ్ లో ఉన్న శివాలయంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. రూరల్ ఎస్సై పి. లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం ఆలయ తాళాలు పగలగొట్టిన దుండగులు స్వామి వారి ఉత్సవ మూర్తులైన మూడు పంచలోహ విగ్రహాలు, శఠగోపం ఎత్తుకెళ్లారని పూజారి వీరభద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చోరీకి గురైన వస్తువుల విలువ సుమారు 60 వేలు ఉంటుందని అన్నారు. సంఘటన స్థలాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆధారాలు సేకరించారు.

# మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 07,( ప్రభాతవార్త



రోజు రోజుకీ మహిళలపై పెరుగుతున్న హింసను ప్రభుత్వాలు అరికట్టాలని ఐద్వా నాయకులు కోరారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని పలు వార్డులలో మహిళలతో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శిపాదూరి గోవర్ధన, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు గాదె పద్మమ్మ లు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ విద్యార్థినులు, మహిళలు, వృద్ధులపై అత్యాచారాలు హింస ఎక్కువ అవుతుందన్నారు .చట్టాలను కట్టుదిట్టంగా అమలుచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత బస్ పథకాన్ని స్వాగతిస్తున్నామని కానీ మహిళలు ఇబ్బంది పడకుండా బస్సుల సంఖ్య పెంచాలన్నారు. మహిళా భరోసా 2500 కల్పించాల న్నారు .ఈ కార్యక్రమంలో నేరెళ్ల సరిత, ఎన్ జానకమ్మ, కీర్తి, ఆకేశ్వరీ,అచ్చమ్మ, షేక్ అనీఫా, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో కరెంట్ షాక్. భయాందోళనలో జంకుతండ ప్రజలు

మిర్యాలగూడ, డిసెంబర్ 07 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం జంకుతండాలో కొద్ది రోజులుగా ఏ ఇంట్లో వస్తువులు ముట్టుకున్నా కరెంట్ షాక్ వస్తుందని తండ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కరెంటు పోయి తిరిగి వచ్చే సమయంలో ఇంట్లో ఇనుప వస్తువులు ఏవి ముట్టుకున్న షాక్ అందుకు కారణాలు తెలియటం లేదని ప్రజలు అంటున్నారు. విషయం విద్యుత్ అధికారులకు సమాచారం అందజేసిన పట్టించుకోకపోవడంతో తండ ప్రజలు కరెంట్ ఎర్త్ ప్రదేశంలో నీళ్ళు పోసి షాక్ రాకుండా తాత్కాలిక నివారణ చర్యలు చేపట్టారు. విద్యుత్ అధికారులకు పట్టించుకోక పోవడంతో తండ ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుంది. సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తండ వాసులు కోరుతున్నారు.

# కేశవులు మృతదేహానికి నివాళులు

నార్కట్పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



పట్టణానికి చెందిన గంజి కేశవులు అనారోగ్యంతో అకాల మరణం చెందారు ఆయన మరణం పట్ల పట్టణ ప్రజలు మరియు నాయకులు సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. మండల మాజీ జడ్పి టిసి దూ దిమెట్ల సత్తయ్య యాదవ్, స్థానిక నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

# భిక్షపతి మరణం పట్ల సంతాపం తెలిపిన నాయకులు

నార్కట్పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

పట్టణ కేంద్రానికి చెందిన రాధారపు నరసింహ కుమారుడు రాధారపు భిక్షపతి అకాల మరణం చెందారు. ఆ యన మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు వరన్న యువసేన అధ్యక్షుడు మాదాసు నరసిం హ మరియు స్థానిక నాయకులు. ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు




అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నట్టు సత్తయ్య, టౌన్ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, లింగాల యాదయ్య, మిర్యాల రాములు , రాధారపు భిక్షపతి, రాధారపు రాములు తదితరులు ఉన్నారు.

# ప్రకృతి ప్రేమికునికి పుట్టినరోజు శుభాకాంక్షలు

నార్కట్పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ప్రకృతి ప్రేమికుడు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త మాజీ రాజ్యసభ సభ్యులు గులాబి సైనికులు సంత న్నగా పిలుచుకునూ జోగినిపల్లి సంతోష్ కుమార్ జన్మదినం సందర్భంగా నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల మాజీ జడ్పిటిసి సూదిరెడ్డి నరేందర్ రెడ్డిలు శనివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణోత్సవం

నార్కట్పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ఆదిదంపతులు పార్వతీ పరమేశ్వరుల పుత్రుడు దేవసేనాని శ్రీశ్రీ సుబ్రహ్మణ్యస్వామి జన్మతిథి అయినటువంటి సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా యల్లారెడ్డిగూడెం చెర్వుగట్టు ఆర్చివద్ద ఉన్న శ్రీసుబ్రహ్మణ్య క్షేత్రంలో ఘనంగా ప్రత్యేక పూజార్చనలు, వల్లీ దేవసేన సమేత శ్రీశ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని ఆలయ వ్యవస్థాపకులు దౌలతాబాదు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి కళ్యాణ ఘట్టాలను వేదపండితుల మంత్రోచ్ఛరణ మరియు వివరణలతో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో కళ్యాణ ఘట్టాలను వీక్షించి తరించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహ్మారెడ్డి దంపతులు , చిట్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు దంపతులు, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యుడు జయారపు రామకృష్ణ దంపతులు, కొండూరు వెంకటేష్ దంపతులు, పసునూరి రమేష్ దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.



# సమగ్ర శిక్షణ ఉద్యోగుల రెండవ రోజు నిరసన దీక్ష


<u>*తిరుమలగిరి డిసెంబర్ 7 ప్రభాతవార్త.*</u>

సమగ్ర శిక్షణ ఉద్యోగుల నిరసన దీక్ష శనివారం నాటికి రెండో రోజు కొనసాగింది ఈ దీక్షకు మద్దతుగా మధ్యాహ్నా భోజన విరామ సమయంలో టీ యుటిఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామెర శ్రీనివాసులు మండల వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్నటువంటి ఎమ్మార్పీ , సీఆర్పీ , పి టి ఐ కేజీబీపీ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది యొక్క డిమాండ్లకు సంఘం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. డి యు టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యుటిఎఫ్ సోమయ్య, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసచారి,సమగ్ర శిక్ష మండల శాఖ



అధ్యక్షులు.బి. సోమేశ్వర్ యాదవ్, స్వప్న గిరిజ నజమున్నిసా, నీరజ,వాణి,కవిత కళావతి, సునీత, నరేష్,సోమేష్ రాజీవ్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఎంతో ఆదర్శం



<u>*తుంగతుర్తి డిసెంబర్ 7. ప్రభాతవార్త*</u>

దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఎంతో ఆదర్శంగా ఉన్నాయని అన్నారం కాంగ్రెస్ పార్టీమాజీ సర్పంచ్ అనూక్.అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నారం.కొత్తగూడెం. కరివిరాల.గ్రామంలో ప్రజా సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్క ృతి కళాజాత ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి పథకాలను వివరించారు ఈ సందర్భంగా తెలంగాణ సాంస్క ృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా జాతప్రదర్శనలు నిర్వహిం చి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో .గ్రామపంచాయతీ సెక్రటరీలు.రమేష్.నాగరాజు. సాంస్క ృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు.పాలకుర్తి శ్రీకాంత్. డప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపొంగి రాధ. మల్లెపాక శిరీష . అంగన్వాడీ టీచర్లు.ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది.ప్రజలు. తదితరులు పాల్గొన్నారు..

# సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

<u>*నాగారం డిసెంబర్ 7ప్రభాతవార్త.*</u>

స్రమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ నాగారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట శనివారం ఎస్ఎస్ ఏ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు మండలంలోని పి ఆర్ టి యు టి పి టి ఎఫ్ యు టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు మద ్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు సంఘం మండల అధ్యక్షులు మాధ స్వామి గౌడ్ మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు గత పద్దెనిమిది ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్నారని, వారి శ్రమను గుర్తించి ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అప్పటి వరకు మినిమం టైమ్ స్కేల్ ను వర్తింపజేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన నూట ఎనభై రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవితభీమా పది లక్షలు, ఆరోగ్యభీమా ఐదు లక్షల సౌకర్యం 61



సం లు నిండిన ఉద్యోగులకు ఇరవై లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. సమగ్ర శిక్షాలోని పిటిఐలకు పన్నెండు నెలల వేతనం ఇవ్వాలి. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు పదిహేను లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు కె.చక్రధర్, మండల అధ్యక్షుడు వి.మల్లయ్య యుటిఎఫ్ మండలాధ్యక్షుడు బి.మహేష్ సంఘాల నాయకులు శ్రీనివాస్ రాందాస్ బ్రహ్మం వెంకన్న కె ఎల్ ఎన్ రావు హరి ప్రసాద్ శీరీన్ సరిత వెంకటేశ్వర్లు లతా పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలన కాదు ప్రజలను మోసం చేసేదగా పాలన

<u>*తుంగతుర్తి.డిసెంబర్.7. ప్రభాతవార్త*</u>

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అని చెప్పి దగా పాలన చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శనివారం మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్స ర కాలంగా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదని అన్నారు ప్రజలు హామీల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయకుండా ఉండడానికే విజయోత్స వాలు జరుపుతుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మీద ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో మహిళలకు 2500 రూపాయలు ఆర్థిక సహాయం. సబ్సిడీ గ్యాస్. 4000 రూపాయలు ఆసరా పెన్షన్ పెంచకపోవడం. ఇలాంటి పరిస్థితులను ప్రజలు ప్రశ్నించకుండా ఉండడానికే ప్రజలు మభ్యపెట్టి అందుకే కాంగ్రెస్ పార్టీ విజయోత్స వాల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కుంటుపడిందని అన్నారు గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో తుంగతుర్తి నియోజకవర్గా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి మంజూరుచే సిందని వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు ఆపివేసినందుకు విజయోత్స వాలు



చేసుకుంటున్నారా అని ఎద్దేవా చేశారు.మండల కేంద్రంలో డబల్ రోడ్డు. తుంగతుర్తి రావులపల్లి బీటీ రోడ్డు పనులు ప్రారంభించినందుకు విజయోత్స వాలు చేస్తున్నారా అని అన్నారు. ఈ విధంగా తుంగతుర్తి నియోజకవర్గం మొత్తం వెనుకబాటుకు గురి చేస్తూ అంతర్గత కొట్లాటలతో ప్రజలను వంచిస్తూ మరోసారి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందాలని రాజకీయ ఎత్తుగడతో కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్స ల నిర్వహిస్తుందని అన్నారు.తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్పు చేయడం. ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద కక్ష సాధింపు చర్యలు అక్రమ అరెస్టులు ఇవేనా మీ ఏడాది పాలన విజయాలు అందుకే ప్రజలు ఈసడించుకుంటున్నారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి బిఆర్ఎస్ పార్టీ నాయకులను గెలిపించాలనికోరారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుగుండ గాని రాములు గౌడ్.తునికి సాయిలు.నాయకులు గుడిపాటి వీరయ్య.కడారి దాసు.ఉప్పుల నాగమల్లు.సుధాకర్. పాల్గొన్నారు

## సమగ్ర శిక్షణ అభియాన్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

<u>*తుంగతుర్తి. డిసెంబర్ 7 ప్రభాతవార్త*</u>

సమగ్ర శిక్ష అభియాన్ఉద్యోగుల కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీని వెంటనే అమలు పరచాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంగం తుంగతుర్తి మండల అధ్యక్షుడు మల్లయ్య అన్నారు శనివారం మండల కేంద్రంలోని ఎం ఆర్ సి కార్యాలయం ముందు రెండో రోజు రిలే నిరాహార దీక్షను చేపట్టారు ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎట్టి చాకిరి చేస్తున్నామని వారి శ్రమను గుర్తించి ప్రభుత్వం సమగ్ర శిక్ష నా అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ప్రతి ఉద్యోగికి జీవిత బీమా కల్పించాలని అన్నారు.గత ఏడాదిసమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న సమయంలో నాటి పిసిసి అధ్యక్షు డిగా ఉన్న రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయితే తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్స రం కాలం పూర్తి అయిందని ఇప్పటివరకు ఎలాంటి చర్చలు జరపలేదని తమకు న్యాయం జరగలేదని అన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే పదో తారీకు నుండి జిల్లా కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణఅభియాన్ ఉద్యోగ ులు.విజయలక్ష్మి.రాజేష్. శ్రీనివాస్. జ్యోతి. సరిత. ఉపేందర్. వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## భారతదేశంలో సిపిఐ ది ఘనమైన చరిత్ర

<u>*తుంగతుర్తి. డిసెంబర్ 7ప్రభాతవార్త*</u>

సిపిఐ పార్టీది ఘనమైన చరిత్ర అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం కోటరామస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడు తూ భారతదేశ స్వతంత్ర సంగ్రా మంలో అగ్రభాగాన నిలబడి జైలు జీవితాలు అనుభవించి ప్రాణ త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ ది అని కొనియాడారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఘనత సిపిఐ పార్టీకి ఉందని ఆయన అన్నారు.




ఈనెల 26 నాపార్టీ పుట్టి 100 సంవత్స రాలు అవుతున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండలో ఉమ్మడి జిల్లా భారీ బహిరంగ సభ వేడుకలకు భారీగా ప్రజలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేడు మతోన్మాదులు , విచ్ఛిన్న కార శక్తులు భారి నుండి దేశాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత నేటి యువతరం పై ఉన్నదని ఆయన గుర్తు చేశారు. ఇన్చార్జ్ జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లంల యాదగిరి, మండల కార్యదర్శి పాల్వాయి పున్నయ్య, మణికంఠ, వసంత పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

<u>*మోతె డిసెంబరు7 ప్రభాతవార్త*</u>

.పాఠశాలలోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలను కార్యకర్తలతో కలిసి సందర్శించారు. విద్యార్థులకు మంచిగా విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. పాఠశాలలో సమస్యలను ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలు ఆయన దృష్టికి తేగా వాటిని రాసిస్తే ఎమ్మెల్యేకి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పాఠశాలకు నిత్యవసర వస్తువులు సరిగా వస్తున్నాయని సిబ్బందిని అడిగారు. విద్యార్థులను వసతులు ఏ విధంగా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, కార్యకర్తలు బొడ్డు నరసయ్య, గడ్డం రాంరెడ్డి, బొక్క ఎల్లారెడ్డి,



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పై విచారణ

.ఆలేరు డిసెంబర్ 7 ప్రభాతవార్త

ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ స్పెషల్ ఫీజుల పేరుతో విద్యార్థుల నుండి అదనపు డబ్బులు వసూలు చేస్తున్న విషయంపై గత కొద్ది రోజుల క్రింద ఉన్నతాధికారులకు ఫిర్యాదు చెయ్యడంతో శనివారం విచారణకు అధికారులు రావడం జరిగింది. జ ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి గణేష్ మాట్లాడుతూ ... ప్రభుత్వం పేద విద్యార్థులు చదువు కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ కళాశాల నడుపుతున్నటువంటి పరిస్థితులలో అదనపు ఫీజుల పేరుతో ప్రైవేట్



కళాశాల స్థాయిలో విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల నుండి వసులు చేసిన డబ్బులను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెమాను విప్లవ్ కుమార్, శరణ్య,దీప్తి తదితరులు పాల్గొన్నారు..




## విద్యార్థులకు కంప్యూటర్ బహుకరణ

ఆలేరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్లను బహుకరించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణు మాట్లాడుతూ పాఠశాలకు కంప్యూటర్ను అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు స్వచ్ఛంద సంస్థ కొండరాజు వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అనాథ పిల్లలకు అనాథ వృద్ధులకు నిరుపేద కుటుంబాలకు వికలాంగులకు సంబంధించి ఏదైనా సమాచారం మా దృష్టికి తీసుకువచ్చిన జయం కు సహాయ సహకారాలు మాకు సాధ్యమైనంతవరకు ఈ సంస్థ ద్వారా అందజేస్తామని అన్నారు ఈ సంస్థ నిరంతరం పనిచేస్తుందని అన్నారు ఈ సమస్త ఎలాంటి లాభాపేక్ష లేకుండా కులమతాలకు అతీతంగా మండలంలోని అన్ని మా లకు విస్తరించే విధంగా ఆలేరు మండలంలో అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు కలిసి మానవసేవే మాధవసేవే అనే నిదానంతో సేవా భావం కలిగి ఉన్న సుమారు 21 మంది సభ్యులు కలిసి ఏర్పాటు చేసి సమస్య నడిపిస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో సమస్త ఉపాధ్యక్షులు పూల నరసింహులు ప్రధాన కార్యదర్శి తుంగ కుమార్ కోశాధికారి చిక్క శ్రవణ్ కుమార్ సభ్యులు పేరపు శ్రీశైలం కందడి ప్రకాష్ రెడ్డి మాలోతు శ్రీను నాయక్ బండి శ్రీనివాస్ గుల్మా రాజిరెడ్డి జూకంటి రమేష్ కాంతి మధు అంగడి ఆంజనేయులు గొట్టం విజయేందర్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి

తుర్కపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణలో భూములు కోల్పో తున్న రైతులకు మార్కెట్ రేట్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ముందస్తు సమాచారంతో నిరసన కార్యక్రమాలు చేపట్టకుండా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బాధలు భూమి లేదా మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య ,మండల కమిటీ నాయకులు తలారి మాతయ్య, కోట నాగరాజు పాల్గొన్నారు

## 100 రోజులుగా పేదల ఆకలి తీరుస్తూ

నార్కట్పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో రోడ్డు మీద వెళుతున్న బాటసారులకు మరియు ఆకలితో అన్నం దొరకక ఇబ్బందులు పడుతున్న అభాగ్యులకు ప్రతినిత్యం అన్నదానం చేస్తున్న దైద నాగరాజు ఆధ్యక్షతన మనం స్వచ్ఛంద సేవా సంస్థ 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆపద్బాంధవ్ ఫౌండేషన్ అధ్యక్షుడు పంజాల శశి కుమార్ దైద నాగరాజును శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ అభాగ్యల ఆకలి తీర్చడం కోసం నిత్యాన్నదానం, ఎక్కడ అవసరమైనా రక్తదానం చేస్తూ ప్రజల సేవకు అంకితమైన మంచి మనసున్న వ్యక్తి దైద నాగరాజును రక్తదాత ప్రాణదాత సుఖీభవ అని కొనియాడుతూ అభినందించారు. కార్యక్రమంలో కొత్తపేట శంకరాచారి, గడ్డం రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తారనే భయంతోనే ముందస్తు అరెస్టులు

**-బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య**

మాడుగులపల్లి, డిసెంబర్ 07 ప్రభాత వార్త :



నల్లగొండ జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తుండడంతో బీఆర్ఎస్ మండల నాయకులను మాడుగులపల్లిలో ముందస్తు అరెస్ట్ చేశారు. నల్లగొండ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేక దాన్ని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తారనే భయంతో ముందస్తు అరెస్టులు చేపిస్తున్నారు అని గత ఐదు సంవత్సరాలలో మా నాయకుడు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్‌రెడ్డి చొరవతో కేసీఆర్ దగ్గరికి వెళ్లి 1500 వందల కోట్లు తెచ్చి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మెడికల్ కాలేజ్, ఐటీ టవర్ప్లై ఓవర్లు పార్కులు సుందరీకరణతో కూడుకున్న రోడ్లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే మీరు వచ్చి ఇయాల ఓపెనింగ్ లు చేయడం సిగ్గుచేటు ఈ రోజు అరెస్ట్ అయిన వారు మాడుగులపల్లి మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య మండల ప్రధాన కార్యదర్శి కందిమల్ల నరేందర్ రెడ్డి మాడుగులపల్లి మాజీ ఎంపీటీసీ కుమారుడు వెన్న శ్రవణ్ కుమార్ రెడ్డి మాడుగులపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండలు కుక్కడం మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి అవంగాపురం మాజీ సర్పంచ్ గంగాధర్ లను అరెస్ట్ చేశారు. ఈ దుర్మార్గపు అరెస్టులకు భయపడేదిలేదని మాట్లాడారు.

## కమ్మంపల్లి సతీష్ కు సన్మానం.

....ఆలేరు డిసెంబర్ 7 ప్రభాతవార్త



ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామానికి చెందిన ఖమ్మం పల్లి సతీష్ పట్టణ కేంద్రం లో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ గత 14 సంవత్సరాలుగా తాత్కాలిక అటెండర్ గా విధులు నిర్వహిస్తు ఒడడం తో, బ్యాంకు ఉద్యోగిగా ప్రకటించడంతో ఉన్నత పదోన్నతి జనగాం టౌన్ బదిలీ కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ 6 వ వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు అధ్యర్యంలో శనివారం ఘనంగా శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో బ్యాంక్ మేనజర్ రామకృష్ణ, చిరంజీవి, శాలిని, కుశల్, ఏ ఎం సి డైరెక్టర్ మాజి డైరెక్టర్ కుండే సంపత్,కుళ్ళ వెంకటేష్, వస్పరి బాలయ్య, పల్లె మహేష్, దొంతుల సరేష్, రాయపూరం శేఖర్, సంగి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

## అక్రమ అరెస్టులను ఖండించిన నాయకులు

నార్కట్పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ఫీడర్ ఛానల్‌ను ప్రారంభించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నార్కట్పల్లి మండల బిఆర్ఎస్, మిత్ర పక్షాల పార్టీల నాయకులు నిరసన తెలుపుతూ ఆందోళణ చేయకుండా నివారించేందుకు స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడాన్ని ఆయా పార్టీ నాయకులు కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రశ్నించే గొంతులను కట్టడిని చేయడానికి తమను అరెస్టు చేయడం పట్ల వారు తీవ్రంగా మండిపడ్డారు. పోలీస్ స్టేషన్ ఎదుటనే ఆందోళణకు దిగి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. అరెస్టైన వారిలో సిపిఎం పార్టీ చింతపల్లి బయ్యన్న, బిఆర్ఎస్ పుల్లెంల వెంకట్, సత్తయ్యగౌడ్, భరత్ గౌడ్, శాపల్లి మాజి సర్పంచ్ కర్నాటి ఉపేందర్ తదితరులు ఉన్నారు..



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

మాడుగులపల్లి, డిసెంబర్ 07 ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం ఎస్ఎల్‌బిసి వద్ద మెడికల్ కళాశాల భవనం శంకుస్థాపన, అనంతరం గంధంవారి గూడెంలో నిర్వహించే ప్రజా పాలన విజయోత్సవాల భారీ బహిరంగ సభకు మాడుగులపల్లి మండలంలోని కల్వాలపాలెం నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు సభకు తరలి వెళ్లినారు. ఈ కార్యక్రమంలో కల్వాలపాలెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకాయల సతీష్ యాదవ్, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేసాని ప్రభాకర్ రావు, తిరుగుడు సోమయ్య యాదవ్, చిట్యాల ఎల్లయ్య,రామగిరి లింగా రావు, కేసాని వెంకట్రావ్, చిట్యాల దానేలు, చిట్యాల సంజీవ, జుశెట్టి వెంకటయ్య మార్కయ్య, దుర్గయ్య, వెంకటయ్య. మొదలగువారున్నారు.



## గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్సీ అని కోరిన గ్రామస్తులు

తుర్కపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మిరి శెట్టి నర్సింలు ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు .గ్రామంలో స్కూల్ ఆడిటోరియం ,అదనపు నాలుగు తరగతి గదులు, ఎస్సీ కాలనీలో మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కోరినట్టు తెలిపారు. ఆయన వీటిపై స్పానుకూలంగా స్పందించినట్లు తన నిధుల నుండి ఇస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు

## కేతావత్ బిచ్యనాయక్ మృతి బాధాకరం కంకణాల వెంకట్‌రెడ్డి

చింతపల్లి,డిసెంబర్7,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం ప్రశాంతపురి తండ గ్రామానికి చెంఇన కేతావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రశాంతపురి తండాలో బిచ్యనాయక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంటబిఆర్ఎస్ నాయకులు కేతావత్,బిల్యా నాయక్, కేతావత్ జగన్‌నాయక్, తదితరులు ఉన్నారు.

# నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చాలి

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, డిసెంబర్ 7,

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి వారి సొంత ఇంటి కల నెరవేర్చాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ లు అన్నారు. శనివారం హుజూర్నగర్ పట్టణంలోని సిపిఎం భవనంలో పిన్నపరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు లేని వారు ఎంతో ఆశతో ఇల్లు, ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇండ్లు ఇస్తామని చెప్పడం జరిగింది అని తక్షణమే సర్వే చేయించి పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాల కాలంలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు కాక



అర్హులైన ఎంతోమంది పేదలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా ఎంతోమంది వికలాంగులు సదరం సర్టిఫికెట్ తెచ్చుకుని పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని వారి సమస్యలు పరిష్క రించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లవెంకట చంద్ర, నూకల లక్ష్మీ నరసమ్మ, షేక్ ఖాసిం, మాదూరి నరసింహ చారి, సిద్దిల వెంకటయ్య, చందాలబిక్షం, నెట్టె వెంకటేశ్వర్లు, బండి గోపి, ఆవులసైదులు తదితరులు పాల్గొన్నారు




# సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల శాంతియుత రిలే నిరాహారదీక్షలు

## ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని ఆందోళన

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, డిసెంబర్ 7,

శనివారం సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న అన్ని విభాగాలు (ఎమ్ ఐ ఎస్, ఎల్ డి ఏ, ఐ ఈ ఆర్ పి లు, సి ఆర్ పి లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ (పి టి ఐ లు) మరియు మెసెంజర్) ఉద్యోగులు మండల వనరుల కేంద్రంలో రాష్ట్ర ఎస్ ఎస్ ఏ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ,ముఖ్యమంత్రి ఇచ్చిన హామీనీ గుర్తు చేస్తూ రాష్ట్ర,జిల్లా అధికారులకు (డి ఈ ఓ గార్లకు) అలాగే మండలంలో పనిచేయు ఎస్ ఎస్ ఏ కాంట్రాక్టు ఉద్యోగులందరూ సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మెలో భాగంగా ఈరోజు స్థానిక మండల వనరుల కేంద్రం వద్ద శాంతియుత నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ లో దాదాపు ఇరవై సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ పద్ధతిలోనే వెట్టిచాకిరి చేస్తున్న ఎటువంటి ఉద్యోగ భద్రత లేదన్నారు. ఎలక్షన్ లకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఎస్ ఎస్ ఏ ఉద్యోగు లందరినీ క్రమబద్ధీకరణ చేసి రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సంవత్సరం గడిచిన ఇచ్చిన హామీను నిలబెట్టుకోలేదన్నారు. తప్పని



పరిస్థితిలో సమ్మె సైరన్ మోగించవలసిన అవసరం ఏర్పడినదని, తెలంగాణ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని సర్వ శిక్ష అభియాన్ లో అన్ని విభాగాలను రెగ్యులైజేషన్ చేయాలని ఈలోగా అందరికి టైమ్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఈ సమ్మె ఉధృతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్నీ ఉపాధ్యాయ సంఘాలు తమకు మద్దతు తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు శ్రీనివాస్,గోవింద్, సి ఆర్ పి లు సైదులు ,బ్రహ్మం , రమేష్, ఎల్ డి ఎ అబ్దుల్ అలీం, ఎం ఐ ఎస్ సమీనా, పి టి ఐ లు కామల్ల రాజు, పాశం శేఖర్, రవి,లక్ష్మి, ఉషా రాణి, మున్ని బేగం, విజయ లక్ష్మి,బాల సైదులు , నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు..

## దొంతగాని సత్యనారాయణ ను సన్మానించిన పాన్ ఇండియా సాంస్కృతిక సంస్థ

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, డిసెంబర్ 7,



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ని విజయవాడ హోటల్ ఐలాపురం కన్వెన్షన్ హాల్ నందు పాన్ ఇండియా సాంస్కృతి సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ సామాజికవేత్తల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాకారులను, సమాజసేవ కార్యకర్తలను,డాక్టర్లను, వివిధ రంగాల కార్మికులను ఘనంగా సత్కరించడం జరిగింది. అందులో భాగంగా హుజుర్ నగర్ పట్టణ రంగస్థల సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ ను పాన్ ఇండియా సాంస్కృతి సంస్థ అద్దంకి రాజావారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముందుగా రంగస్థలం దొంతగాని కళాబృందం ప్రదర్శించిన అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి ప్రదర్శనను తిలకించిన ఆహుతు లందరూ కళాకారులను ప్రశంసించారు. అనంతరం నృత్య ప్రదర్శనలను ప్రదర్శించిన కళాకారులు సిహెచ్ నాగయ్య, దొంతగాని మణిదీప్, దాసరి సుకన్య, బీరవోలు అఖిల, డాన్స్ మాస్టర్ వీరబాబులను శాలువాతో సత్కరించారు.

# ఆడపిల్లల భద్రతపై అవగాహన

గరిడేపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త



:మండల పరిధిలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమాలను బిఎస్సి వ్యవసా య డిగ్రీ కోర్స్ విద్యార్థులు నిర్వ హిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం ఆడపిల్లల భద్రత ప్రాముఖ్యతపై అవగాహన శిబిరాన్ని గడ్డిపల్లి లోని అరబిందో పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ డిగ్రీ కోర్స్ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు ప్రస్తుత ఆధునిక సమాజంలో ఆడపిల్లలు తమ భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని భద్రతకు ఉన్న ప్రాము ఖ్యతను వారు వివరించారు. ఆడపిల్లలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని సమాజంలో ధైర్యంగా ఎలా ముందుకెళ్లాలని దీంతోపాటు మహిళలకు విద్య సమాజంలో గౌరవం స్వయం నిర్వాహకత భద్రత వంటి అంశాలపై వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ డిగ్రీ కోర్స్ విద్యార్థులు అనిత, అన్మిష, వర్షిత రెడ్డి, అశ్విని, దీక్షిత, దివ్య, లావణ్య, నేహ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు దోహదపడతాయి

నేరేడుచర్ల, డిసెంబర్ 7 ప్రభాతవార్త.



దొంగతనాల, అసాంఘిక కార్యకలాపాలానివారణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు, శనివారం మండల ంలోని కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామస్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, ఏదైన నేరాలు, ఘర్షణలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందుతులను వెంటనే గుర్తించడానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చరసాని మాధవరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొడాలి భాస్కరరావు తో పాటు గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## మూడు ఉద్యోగాలు సాధించిన శ్వేత పట్టుదలతో విద్యను అభ్యసించి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన శ్వేత

నేరేడుచర్లడిసెంబర్ 7 ప్రభాతవార్త



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే గగనమైపోతున్న తరుణంలో ఒకేసారి మూడు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలు సాధించి నేరేడుచర్లకు చెందిన గుండు శ్వేత పలువురికి ఆదర్శంగా నిలిచింది, ఇటీవల టీఎస్ పి ఎస్ సి విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో హిందీ భాష జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించారు. ప్రస్తుత ఈమె మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, రంగారెడ్డి జిల్లా షాబాద్ లో పిజిటి హిందీ అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు ఈమె టీజీటీగా కూడా ఎంపికయ్యారు. మండల కేంద్రానికి చెందిన గుండు. శ్రీహరి, సౌభాగ్యమ్మ దంపతుల ద్వితీయ సంతానమైన ఈమె ఒకటి నుండి ఆరవ తరగతి వరకు క్రాంతి స్కూల్లో, పదవ తరగతి వరకు శ్రీవాణి పాఠశాల యందు విద్యనభ్యసించి, డిగ్రీ, హిందీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లిదండ్రుల సహకారంతో పాటు భర్త నరేష్,మరియు ప్రభుత్వ ఉద్యోగులైన అక్కా,బావల సలహాలు సూచనలతో ఈ ఉద్యోగాలుసాధించానన్నారు. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన శ్వేతను పలువురు అభినందించారు

# మెప్మా అర్ పి లకు వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డికి వినతి

హుజూర్ నగర్ టౌన్ డిసెంబర్7,ప్రభాతవార్త

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ లో పనిచేస్తున్న అర్ పి లకు 8 నెలలు గా పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ శనివారం హుజూర్ నగర్ లోని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నివాసంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కి అర్ పి లు వినతి పత్రం అందజేశారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పేదరిక నిర్మూలన సంస్థ విభాగంలో పనిచేస్తున్న అర్ పి లు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పనిచేస్తున్నా మన్నారు. అంతేకాకుండా మహిళ సమాఖ్య సంఘాలను బలోపేతం చేస్తూ వారికి రుణా లు అందిస్తున్నామన్నారు. ఆర్పి లకు రావలసిన పెండింగ్ వేతనాలు తమ కుటుంబాలను కాపాడాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, అర్పి లు చిట్యాల ఆదిలక్ష్మి,రాయల లక్ష్మి సునీత, రమణ, నాగమణి ఇతర అర్ పి లు పాల్గొన్నారు.



# కోతుల స్వైర్య విహారం బెంబేలెత్తుతున్న ప్రజలు

నేరేడుచర్ల, డిసెంబర్ 7 : ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దర్శించర్ల గ్రామంలో కోతులు స్వైర విహారం చేస్తున్నడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు, గుర్తుతెలియని వ్యక్తులు కోతుల గుంపులను గ్రామాల సమీపంలో విడిచి వెళుతుండడంతోరోజు రోజుకు గ్రామాల్లో విపరీతంగా పెరిగిపోతున్న కోతుల గుంపులతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గత కొద్ది రోజులుగా కోతులు గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి రావడంతో ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. మండలంలోని దిర్శించర్ల గ్రామంలో కోతులు గుంపులుగా సంచరించడంతో చిన్నారులు వీధుల్లోకి రావాలంటే భయపడుతున్నారు. అంతే కాకుండా ఇండ్లలోకి దూరి బట్టలతో పాటు వంట సామాగ్రిని మొత్తం నాశనం చేస్తున్నాయి. ఇంటి పై రేకుపైన ఎగురుతూ గంతులు వేస్తుండడంతో ఇంట్లో నిద్రించే పరిస్థితి లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ పరిస్థితి అన్ని గ్రామాల్లో నెలకొందనిఇప్పటికైన అధికారులు స్పందించి కోతుల పట్టేవారిచే వాటిని బంధించి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




## కొనసాగుతున్న అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా శనివారం పగిడోజు రామాచార్యులు-భాగ్యలక్ష్మీ, సంతోష్‌కుమార్‌శాస్త్రి-అశ్వినిల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు



రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

## ఆరెగూడెం, కాట్రేవుల్లో దివీస్ ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ఆరెగూడెం, కాట్రేవు గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లోని చిన్నారులకు దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు కె.వేణుగోపాల్, ఆర్.లక్ష్మణచారిలు అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని 310 మంది చిన్నారులకు దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో డా॥ నరేష్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. దివీస్ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.



## మాజీ ఎంపిపి మంచికంటి జనార్ధన్ మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మాజీ ఎంపిపి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచికంటి జనార్ధన్‌గుప్తా(90) మృతి పట్ల మండల కాంగ్రెస్ నాయకులు శనివారం దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఎంపిపిగా, కాంగ్రెస్ నాయకుడిగా ఈ ప్రాంతానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, వంగూరి సత్తయ్య, ఏర్పుల సుదర్శన్, జరుపుల కవిత జగన్, రాచకొండ రమేష్‌బాబు, జక్కిడి మేగారెడ్డి, ఉప్పల కృష్ణ, చిలువేరు అంజయ్య, జక్కర్తి రాజు, బొమ్మరబోయిన రవికుమార్, అంతటి ఇస్తారి, ఉప్పల రాజయ్య, జక్కా నాగభూషణం, శ్రీరాముల మైసయ్య, గార్లపాటి వెంటకేశం, మెగావాత్ రెడ్డి నాయక్, ఉప్పల నాగరాజు, కొండ నవీన్, రాజు, సాయిబాబా, వెంకటేశం, యాదయ్య, బలరాం, ధర్మయ్య తదితరులున్నారు.

## తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక కొడుకు ఆత్మహత్య

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సర్వేల్ గ్రామంలో శణివారం చోటు చేసుకుంది. సర్వేల్‌కు చెందిన మాజీ ఎంపిపి కాటం రాములు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు ముగిసిన కొద్ది గంటల్లోనే ఆయన చిన్న కుమారుడు కాటం శ్రీశైలం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## దీక్షలకు యుటిఎఫ్ సంఘీభావం.

త్రిపురారం. ప్రభాతవార్త:

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు శనివారం టిఎస్ యుటిఎఫ్ సంఘీభావం ప్రకటించింది. దీక్షా శిబిరాన్ని సందర్శించిన అనంతరం సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కట్ల మధుసూదన్, సైదులు లు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష అన్ని విభాగాల ఒప్పంద ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధికార ప్రతినిధి శివశంకర్, ఒప్పంద ఉద్యోగ సంఘ నాయకులు రాములు, బాలయ్య, రాము, నాగ లీల, సంపత్, సలీం జానీ పాషా అలివేలు తదితరులున్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ధర్మో జిగూడెం గ్రాఆనికి చెందిన సామిడి బుచ్చిరెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన చెక్కును శనివారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీహరి, మాజీ సర్పంచు బద్రి లింగయ్య, కొంతం బుచి ్చరెడ్డి, ఊదరి శ్రీనివాస్, బద్రి పోచయ్య, లింగయ్య, దాసరి గణేష్, డాకోజి సతీష్, జంగం శేఖర్, ఐతరాజు శ్రీకాంత్, దాసరి శేఖర్ తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త



సీజనల్ వ్యాధులను అరికట్టడం కోసం ప్రతి ఒక్కరు నిరంతరం పాటుపడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥మనోహార్ సూచించారు. తంగడపల్లి పి వాచ్‌సిని ఆయన శనివారం సందర్శి ంచారు. రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య ఉప కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, ఆన్‌లైన్ డేటా ఎంట్రీ తదితరాలను ఆయన ఎంఎల్‌హెచ్‌పిలతో సమీక్షించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా॥కాటం రాజు, సూపర్‌వైజర్ సత్యనారాయణ, ఝాన్సీ, ఇస్తారి, స్టాఫ్ నర్సు సౌజన్య, ల్యాబ్ టెక్నిషియన్ ఇందిర, ఫార్మసిస్టు ఉమారాణి తదితరులున్నారు.

## ఇజిఎస్ పనులపై ఓపెన్ ఫోరం

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త




గ్రామీణ ప్రాంతాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని డిఆర్‌డిఎ అదనపు పిడి జి.సురేష్‌కుమార్ అన్నారు. మండంలో 15వ విడతలో చేపట్టిని పనులను శనివారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిఓ ఉపేందర్‌రెడ్డి, ఎంపిడిఓ ఉపేందర్, అంబుడ్స్‌మెన్ వీరమల్లు, ఆదిత్య, గంగరాజు, ఈశ్వరయ్య, రమాదేవి, టిఎలు, ఎఫ్‌ఎలు తదితరులున్నారు.

## సీఎం సభకు తరలి వెళ్లిన శ్రేణులు.

త్రిపురారం. ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి శనివారం నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండలం నుండి పలు గ్రామాలకు జన సమీకరణకు బస్సులను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంతో వివిధ గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.



## హరీష్‌రావును కలిసిన భూ నిర్వాసితులు

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త



గత ఎన్నికల సమయంలో ట్రిపుల్‌ఆర్‌పై కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను నేడు అమలు చేయడం లేదని, దీంతో భూ నిర్వాసితులు, ప్లాట్లు కొల్పోతున్న బాదితులు తీవ్రంగా నష్టపో తునా ్నరని తమకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉండాలని కోరుతూ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును భూ నిర్వాసితులు శనివారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భూ సేకరణ చట్టంను అమలు చేయడం లేదని, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారన్నారన్నారు. తమకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మందోళ్లగూడెం మాజీ ఉప సర్పంచు బోరెం శేఖర్‌రెడ్డి, భూ నిర్వాసితులు జాల వెంకటేశం, సందగళ్ల మల్లేశం తదితరులున్నారు.

## ప్రాచీన హస్త కలళలు కాపాడుకోవాలి

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ప్రాచీన హస్త కళలను అధ్యయం చేయడానికి హైద్రాబాద్‌కు చెందిన ఆర్నిత ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ విద్యార్థులు మండలంలోని కొయ్యలగూడెం, మల్కాపురం గ్రామాల్లోని టైక్స్‌టైల్స్ పార్కును సందర్శించారు. కొయ్యలగూడెంలో ప్రకృతి రంగులతో వస్త్రా్తలను తయారు చేసే విధానాన్ని దుయ్యాల శంకర్ వారికి వివరించారు. పర్యావరణహితంగా వస్త్రాలకు రంగులను అద్దే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యర్కమంలో ఫ్యాషన్ ఇన్స్‌ట్యూట్ ఫ్యాకల్టీలు ఎం.సరిత, జె.రచిత, జి.రక్షిత తదితరులున్నారు.

## చౌటుప్పల్‌ను సందర్శించిన సిపి సుదీర్‌బాబు

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త



రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్‌బాబు శనివారం చౌటుప్పల్‌లోని ఎసిపి కార్యాలయాన్ని సందర్శించారు. సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన నిమిత్తం చౌటప్పల్‌కు వచ్చిన ఆయన పోలీసు అధికారులతో పలు అంశాలపై డిసిపి రాజేష్ చౌహాన్, ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డిలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు సిపి సుదీర్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, దబ్బటి రాములు, సందగళ్ల మల్లేశం, జాల వెంకటేశం, మల్లేశం తదితరులున్నారు

## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం పాలగుడు వెంకన్నగుప్తా-రజితల కుమారుడు సాత్విక్ జన్మదినం సందర్భంగా, మువ్వా సుదీర్-డా॥ప్రియాంకల కుమార్తె జస్రత జన్మదినాలను పురస్కరించుకుని అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, దేప అనిల్, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహా, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్, స్వామిదాస్ తదితరులున్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు ...

<u>*భువనగిరి డిసెంబర్ 7 ప్రభాతవార్త:*</u>

రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్స వాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. ప్రజా పాలన విజయోత్స వాల్లో భాగంగా నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సాయంత్రం 6.00 గంటలకు తెలంగాణ సంగీత నాటక చైర్మన్ అలేఖ్య పుంజల బృందం చే కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహి ంచనున్నరన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, తెలంగాణ సాంస్క ృతిక సారథి కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు .దీనికి సంబంధించి సన్నాహక ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయని అన్నారు తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పైన సంగీత, నాటక అకాడమీ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, బృందం అన్ని జిల్లాలో పర్యటించడం జరిగిందని . ఇందులో భాగంగా యాదాద్రి



భువనగిరి జిల్లా కేంద్రంలో రేపు సాయంత్రం 6 గంటలకు ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందం ప్రజా వి జ యో త్స వా ల కా ర్య క్ర మా న్ని నిర్వహిస్తుందని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమానికి జిల్లా లోని ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు,పెద్దలు, మీడియా ప్రతినిధులు, అందరు పెద్ద ఎత్తున పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామ పంచాయితీలలో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను ప్రచురణ

<u>*మేళ్లచెరువు డిసెంబర్ 7 ప్రభాతవార్త*</u>

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, మండలంలోని అని ్న గ్రామ పంచాయితీల కార్యాలయాల్లో శనివారం గ్రామ పంచాయితీల ఎన్నికలకు



సంబంధించిన 15 2 వార్డుల వివరాలు, 167 పోలింగ్ కేంద్రాల వివరాలను మండల ప్రజలందరికీ తెలిసేందుకు బహిరంగంగా నోటీస్ బోర్డులో అంటించి ప్రదర్శించారు. మండలం లోని 16 గ్రామ పంచా యితీల్లో, 152 వార్డులలో గ్రామ పంచాయితీల ఎన్నికల కోసం 167 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, అబ్దుల్ సుభానీ, గోపిశెట్టి చంద్రకళ, షేక్ అబ్దుల్ రహమాన్, చక్రవర్తి, పవన్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, సునిత, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్యామ్‌కుమార్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని గ్రామపంచాయితీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ అర్చనలు, అభిషేకములు

<u>*మేళ్లచెరువు డిసెంబర్ 7 ప్రభాతవార్త*</u>

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహ స్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు. హారతు లు, దైవనామ స్మరణ భజనలు,, గుడి సేవలు, విశేష అర ్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, సుదర్శన ం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూ ర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనా ్నరు.



## కోలపూడి యోహాన్‌కు ఘన సన్మానం

<u>*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త*</u>

హుజూర్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు



కోలపూడి యోహాన్‌ను తిలక్‌నగర్‌కు చెందిన అంబేద్కర్ అసోసియేషన్, మాల మహానాడు నాయకులు శనివారం శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పట్టణంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో పేదలకు ఆర్థికంగా సహాయం చేయడమే గాకుండా ప్రతి సంవత్స రం తిలక్‌నగర్ వద్ద అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరినీ కలుపుకు పోయే వ్యక్తి యోహాన్‌ను సన్మానించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కుడితొట్టి ఇర్మియ, మామిడి ఇమ్మానియేల్, లచ్చుమళ్ల నాగేశ్వరరావు, కోలపూడి డేవిడ్, సతీష్, కమలాకర్, మామిడి కోటేశ్వరరావు, కోలపూడి కాంతయ ్య, ప్రమోద్, ఇషాక్, సైదులు, మామిడి సామేల్, నిఖిల్, హరీష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్‌టియుసి కృషి

### - యరగాని నాగన్నగౌడ్

<u>*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త*</u>

కార్మికుల, కర్షకుల సంక్షేమం కోసం ఐఎన్‌టియుసి కృషి చేస్తుందని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. హైద్రాబాద్ నగర ంలో ని రవీ ంద్రభారతిలో జరిగిన ఐఎన్‌టియుసి రాష్ట్ర సదస్సులో ఆయన మాట్లాడుతూ కార్మికుల పనిదినాలు, బీమా ప్రమాద సౌకర్యాలు, వేతనాల పెంపు వంటి విషయంలో ఐఎన్‌టియుసి ముందుండి పోరాడుతుందని అన్నారు. కేంద్రం చేసిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు




చేయాలని దేశవ్యాప్తంగా ఐఎన్‌టియుసి పోరాడిందన్నారు. ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి నాయకత్వంలో మరింత ముందుకు కార్మికుల ప్రయోజనాల కోసం పోరాటాలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు యరగాని గురవయ్య, బెల్లంకొండ గురవయ్య, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, పాశం రామరాజు, మేళ్లచెరువు ముక్కంటి, చింతకాయల రాము, మద్దం నాగేందర్, సయ్యద్ ముస్తాఫా, వల్లపుదాసు రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ముందు నిలిపిన మోటార్ సైకిల్ దగ్ధం

<u>*భువనగిరి రూరల్ డిసెంబర్ 7 ప్రభాతవార్త:*</u>

ఇంటి ముందు ఉన్న మోటార్ సైకిల్ దగ్ధమైన సంఘటన మండలం



పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలిలా గ్రామానికి చెందిన రాంపల్లి అరుణ్ కుమార్ గౌడ్ రోజులా గానే తన పల్సర్ బండిని శుక్రవారం రాత్రి ఇంటి ఆవరణలో పార్కింగ్ చేశారు. సుమారు రాత్రి రెండు గంటల సమయంలో మంటలు రావడంతో కుటుంబ సభ్యులు గమనించి కేకలు వేయడంతో గ్రామస్తులు నీళ్ల పోసి మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేశారు. అప్పటికే బండి దగ్ధమైనట్లు తెలిపారు. రాంపల్లి అరుణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అనుమానితులని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

## ఈనెల IIన ఆంజనేయుస్వామి విగ్రహా ప్రతిష్ట

### భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలి

<u>*భువనగిరి రూరల్ డిసెంబర్ 7 ప్రభాతవార్త :*</u>

భువనగిరి పట్నణ లోని ఖిల్లా సమీపంలో ఈనెల 10,11,12 తేదీలలో నిర్వహించబోయే ఆంజనేయుస్వామి వారి విగ్రహా ప్రతిష్టకు భక్తులు అధిక



సంఖ్యలో హాజరు కావాలని శనివారం ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ వాడిచార్ల లక్ష్మి కృష్ణ యాదవ్ లక్ష, దొంత లక్ష్మణ్( డిబిఆర్) లక్ష రూపాయలు ఆలయ కమిటీ కీ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తాడూరి కిష్టయ్య, తాడూరి చంద్రయ్య, తాడేం రాజశేఖర్, బలరాం, తాడూరి బాల శంకర్, తాడూరి మల్లేష్, ఉట్కూరి భాస్కర్, రామాంజనేయులు మనీష్ చాంద్ తదితరులు పాల్గున్నారు.

## ఉత్సాహభరితంగా సిఎం కప్ ఆటల పోటీలు

<u>*మేళ్లచెరువు డిసెంబర్ 7 ప్రభాతవార్త*</u>

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో, రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సిఎం కప్ ఆటల పోటీలను మండల విద్యాధికారి కా కుమాను వెంకటరెడ్డి ప్రారంభించారు. ఉత్సా హభరితంగా ఆటలు కొనసాగుతున్నాయి. ఆదివారం కూడా ఈ ఆటల పోటీలు కొనసాగుతాయని ఎంఈవో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బాణోతు రాములునాయక్, శ్రీనివాసరావు, పొనగండ్ల నారపురెడ్డితోపాటు పెద్ద సంఖ ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# యాదాద్రి థర్మల్ ప్రాజెక్టు యూనిట్-2 జాతికి అంకితం

## పైలాన్ అవిష్కరణ
## పవర్‌ప్లాంట్‌లో 53 నిమిషాలు అధికారులతో మాట్లాడిన సిఎం రేవంత్‌రెడ్డి

**మిర్యాలగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చేందుకు కీలకమైన యాదాద్రి విద్యుత్ కేంద్రాన్ని శనివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జాతికి అంకితం చేశారు. విద్యుత్ కేంద్రంలో 2వ యూనిట్‌ను ప్రారంభించిన అయన మొత్తం 4000 మెగావాట్ల సామర్ధ్యం గల యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ ఒకటి, రెండు యూనిట్లలో విద్యుత్ ఉత్పాధన ప్రారంభమై వాణిజ్య ప్రాతిపదికన రాష్ట్ర అవసరాలు తీర్చేందుకు విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానం చేసే ప్రక్రియను అధికారికంగా 2వ యూనిట్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సుమారు 30వేల కోట్ల అంచనాలతో దేశంలోనే మొదటిసారి ఒకే చోట 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే 5 యూనిట్లను 4,276 ఎకరాల్లో 2017లో పనులు ప్రారంభించి 2021లోగా పూర్తి చేయాల్సి నప్పటికీ కరోనా కారణంగా పనులు అలస్యం కావడంతో వచ్చే మార్చి అఖరు నాటికి 5 యూనిట్ల మొత్తం విద్యుత్ సామర్థ్యాన్ని పూర్తి చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన థర్మల్ పవర్‌ప్లాంట్ నల్లగొండ జిల్లాకే తలమానికమని భావించిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా పనులను వేగవంతం చేసిందన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం 4.07 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పవర్‌ప్లాంట్‌కు చేరుకున్న అయనకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. 4.20 గంటలకు ప్రత్యేక కాన్వాయ్ ద్వారా పైలాన్‌కు చేరుకొని అవిష్కరించి యూనిట్ రెండు ద్వారా 800 మెగావాట్ల విద్యుత్‌ను ప్రారంభించి గ్రిడ్ అనుసంధానం చేశారు. మొత్తం 53 నిమిషాలు పవర్ ప్లాంట్‌లో గడిపిన



అయన 40 నిమిషాలు ప్లాంట్‌లోనే ఉండి అన్ని విషయాలను సీఈ సమ్మయ్యతో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ భద్రతతో అయన పర్యటన సాయంత్రం 5గంటలకు ముగిసింది. సిఎం రేవంత్‌రెడ్డి రాకతో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదరం రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర్‌రావు, నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, టిఎస్‌ఎస్పి డిసిఎల్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, పగిడి రామలింగయ్యయాదవ్, దీరావత్ స్కైలాబ్‌నాయక్, గాయం ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన కలెక్టర్

**భువనగిరి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**

కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు 3వేల బెడ్ షీట్ లను శనివారం రోజు పంపిణీ చేశారు. గోపాల్ అగర్వాల్ ఉదార స్వభావముతో ఎస్సి,ఎస్టీ , బిసి, మైనారిటీ ప్రభుత్వ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 3వేల బెడ్ షీట్స్ ఉచితంగా అందించారు. జిల్లా కలెక్టర్ అన్ని సంక్షేమ శాఖల అధికారులకు బెడ్



షీట్స్ పంపిణీ చేయడము జరిగింది. ట్రైబల్ హాస్టల్ లకు 528 , బిసి వెల్ఫేర్ హాస్టల్ లకు 1007, ఎస్సి వెల్ఫేర్ హాస్టల్ లకు 100



,కెజిబివి,మోడల్ స్కూల్ లకు 1365 బెడ్ షీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.,

## ఉదయ సముద్రం ఎత్తిపోతల పధకంను జాతికి అంకితం చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

ఉదయ సముద్రం ఎత్తిపోతల పధకంను ఎట్టకేలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణమ్మకు జలహారతులు ఇచ్చి జాతికి అంకితమిచ్చారు.హైద్రాబాదునుండి శనివారం మధ్యాహ్నం హెలికాప్టర్ ద్వారా నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చేరుకుని ముందుగా పైలాన్‌ని ఆవిష్కరించారు.అనంతరం కాలవ పనులను ప్రారంభించి రిజర్వాయర్ వద్ద నీటిని విడుదల చేసి కష్ణమ్మకు చీర సార సమర్పించి హారతులు పట్టి సహచర మంత్రులతో ఆనందంతో పరవశించిపోయారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ్మ, ఉత్తమ్ కుమార రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తో పాటు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం సంబందిత అధికారులను ప్రాజెక్టు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రాజెక్టుకు





సంబంధించిన భూసేకరణ, లక్ష ఎకరాలకు సాగునీరందేలా మిగిలి పోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ గ్రామవాసి నా సహచర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆయన సోదరుడు రాజగోపాల్ రెడ్డిల 20 ఏండ్ల కల నేడు ఫలించిన వేళ అని , ఆయన వీరోచిత పోరాటం వల్లనే నేడు ప్రాజెక్టు ప్రారంభం జరిగిందని ఈ సందర్భంగా కోమటి రెడ్డి సోదరులను సిఎం అభినందించారు.పైలాన్ వద్దకు చేరిన ముఖ్యమంత్రికి వేద పండితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రిజర్వాయర్ వద్ద పూజలు చేసిన సిఎం రేవంత్ మంత్రులు కృష్ణమ్మ పరవళ్ళను చూస్తూ ఈ ప్రాజెక్టుతో లక్ష ఎకరాలకు సాగునీరందించడం గొప్ప విషయమని అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేసి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు చేసే కృషికి తోడ్పాటు అందిస్తానని స్థానిక ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు.ప్రాజెక్టు క్రింద ఉన్న గ్రామాలలో ఎటువంటి భూసేకరణలు పెండింగ్‌లో ఉన్నా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.పైలాన్ ఆవిష్కరణకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం, వేద పండితులతో కలిసి ఆశీర్వచనాలు అందజేశారు.ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యేలు వేముల వీరేశం, రాజగోపాల్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి, జైవీర్ రెడ్డి, బాలు నాయక్, మందుల సామెల్, బీర్ల ఐలయ్య,మాజి డిప్యూటి స్పీకర్ నేతి విద్యాసాగర్, డైరీ చైర్మన్ అమిత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అన్ని శాఖలకు చెందిన ఉన్నతాధికారులు,మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డెభూపాల్ రెడ్డి, బండ సాగర్ రెడ్డి, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎంను సన్మానించిన చైర్మన్ మోహన్ రెడ్డి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నార్కట్‌పల్లి మండలంలోని గోపులాయిపల్లి గ్రామంలో ఉన్న హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఘనంగా సత్కరించి దేవాలయ చిత్రపటాన్ని అందజేశారు.రాష్ట్రంలో యాదగిరిగుట్ట తరువాత సువిశాల క్షేత్రమైన వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయాన్ని ఇటీవల 2023లో శ్రీ కంచి కామకోటి పీఠం జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి విచ్చేసి వారిజాల వేణుగోపాల స్వామి క్షేత్రాన్ని సందర్శించి ఇక్కడి వాతావరణం ధార్మికతకు అనుకూలంగా ఉందని, ఇక్కడ శంకర మఠం, భక్తుల సందర్శనార్ధం సరస్వతీ సహిత శంకరాచార్య విగ్రహాలను, మరియు శిల్పశాస్త్ర పాఠశాలను ఏర్పాటు చేయమని సూచించారని, కనుక ప్రభుత్వ సహకారంతో మఠం, విగ్రహాలు మరియు శిల్పశాస్త్ర పాఠశాల నిర్మాణములు, భక్తుల సౌకర్యార్థం కొన్ని వసతుల ఏర్పాటుకు నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం నార్కట్‌పల్లి మండలానికి హరిహరులు ఒక పక్క విష్ణుఆలయం, మరో ప్రక్కన పరమశివుడు ఉన్నాడని, తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ప్రతి నెల అమావాఆస్య సందర్భంగా లక్షల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని, ఈ రెండు దేవాలయాలను రాష్ట్ర ధార్మిక పర్యాటక కేంద్రాలుగా అబివృద్ధి పరిచేందుకు తగిన నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని, అదే విధంగా ఈ రెండు మహిమాన్విత క్షేత్రాలను ఒక సారి దర్శించాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న కోమటి రెడ్డి బ్రదర్స్‌ను అభినందిస్తూ త్వరలో గోపలాయిపల్లి, చెర్వుగట్టు క్షేత్రాలను సందర్శించి స్వామి వారి ఆశీస్సులు తీసుకుంటానని అదే విధంగా ఆయా క్షేత్రాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.చైర్మన్ తో పాటు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,రాజ్‌గోపాల్ రెడ్డి, పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ పవన్ రెడ్డి , ఆలయ అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

